నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
ఆదివారం 30 మార్చి 2025 : పేజీలు 8

వివేకా హత్య గురించి

# ఎంపీ అవినాష్‌కు అన్నీ తెలుసు

**జగన్ కు తెలియదా?..**

**బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి హాట్ కామెంట్స్**



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్
మాజీ మంత్రి వివేకా హత్య గురించి ఎంపీ అవినాష్ రెడ్డికి అన్నివిషయాలు తెలుసని తేలింది. ఈ క్రమంలో వివేకా హత్య జగన్ కు తెలియదా అని ప్రశ్నిస్తున్నా.. అంటూ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రశ్నించారు. శనివారం కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జమిలీ ఎన్నికలు రాబోతున్నాయి. కూటమితో పోటీ చేస్తున్నాం. బిజెపి దే మళ్లీ అధికారమని మిగతా 2పేజీలో



# షోకాజ్‌కు సమాధానం చెప్పు

**మేయర్ సురేష్‌బాబుపై ఆర్ శ్రీనివాసరెడ్డి ధ్వజం**

- మా తాతాల కాలం నుంచే కాంట్రాక్టర్లము
- షోకాజ్‌కు భయపడి మాట్లాడుతున్నావు
- తప్పులు జరిగితే ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటాయి
- షోకాజ్ నోటీసుకు భయపడి ఏదో మాట్లాడుతున్నావు
- అక్రమాలకు పాల్పడిన మేయర్‌గా నిన్ను సహించేది లేదు

కడప బ్యూరో - మేజర్ న్యూస్

నీ అవినీతిని ఎండగడుతూ ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసుకు మొదట సమాధానం చెప్పు. అది చెప్పలేక భయపడుతూ కుంటి ఆరోపణలు చేయడం ఏమిటని మేయర్ సురేష్ బాబును టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి(వాసు) ప్రశ్నించారు. మిగతా 2పేజీలో

# అవినీతి నీకే చెల్లు!

**శ్రీనివాసరెడ్డిపై మేయర్ సురేష్‌బాబు ఘాటు విమర్శలు**

- నేను ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా
- మా పెద్దలు సంపాదించిన సొంత ఆస్తులను అమ్ముకున్నా
- అధికారం ఎక్కడుంటే అక్కడ పబ్బం గడుపుకుంటావు
- అవినీతికి పాల్పడిన నీ కంపెనీని బ్లాక్‌లిస్టులో పెట్టలేదా
- దొంగబిల్లులతో రూ.80లక్షలు స్వాహా చేసేందుకు యత్నం

కడప బ్యూరో - మేజర్ న్యూస్

అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆర్‌కే ఇన్‌ప్రాస్టక్చర్ సంస్థ ద్వారా వేలకోట్ల పనులు చేసి ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటున్నది నీవుకాదా? అంటూ టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి(వాసు)ని కడప నగర మేయర్ కె సురేష్‌బాబు మిగతా 2పేజీలో

కీచక ఉపాధ్యాయుడికి

# దేహశుద్ధి..!

**నాలుగవ తరగతి విద్యార్థినిపై వికృత చేష్టలు ..**

**తల్లిదండ్రులకు చెప్పిన విద్యార్థిని..**

**పాఠశాల వద్దకు చేరుకుని చితకబాదిన తల్లిదండ్రులు బంధువులు..**



బద్వేల్ మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ శివ నగర్‌లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పాఠశాల ఉపాధ్యాయుడుఅన్వర్ అన్వర్ భాష చేసిన విషయాన్ని విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పడంతో తల్లిదండ్రులు చుట్టుపక్కల వారు బంధువులు పాఠశాల వద్దకు చేరుకుని కీచకఉపాధ్యాయుని చితకబాది దేహశుద్ధి చేశారు. వివరాల్లోకి వెళితే బద్వేల్ పట్టణంలోని శివానగర్లో ఏర్పాటు చేసిన లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఆరో తరగతి వరకు విద్యార్థులకు విద్యాబుద్ధులు నిర్వహిస్తూ ఉంటారు. అదే పాఠశాలలో విద్యను అభ్యస్తున్న నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్లఅక్కడే విధులు నిర్వహిస్తున్న అన్వర్ భాష అనే ఉపాధ్యాయుడు ఆ విద్యార్థిని పాఠశాల ఆవరణంలోని మిగతా 2పేజీలో

జిల్లా ప్రజలకు..

# ఉగాది,పండుగ శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

కడప, మేజర్‌న్యూస్ : విశ్వావసునామ తెలుగు సంవత్సరాది ఉగాది, అలాగే పవిత్ర రంజాన్ పండుగలను భక్తి శ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని, ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు, ఆరోగ్య సౌభాగ్యాలను నింపాలని కోరుకుంటూ జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శనివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ ఉగాది, రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు ఉన్న ప్రత్యేకతను పేర్కొంటూ, ఆరురుచుల కలయికగా రూపొందించే ఉగాది పచ్చడి మన జీవన తత్త్వాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. వైద్యపరంగా కూడా ఈ పచ్చడి వేసవి వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుందన్నారు. ఈ విశ్వావసునామ సంవత్సరంలో ప్రకృతి అనుకూలంగా మారి, జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, జిల్లాలో అభివృద్ధి వేగంగా సాగాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక దృక్పథంలో జీవితం సుఖదుఃఖాల మిశ్రమమని, ఉగాది పండుగ మనకు ఈ జీవితసత్యాన్ని మిగతా 2పేజీలో

# పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచాలి

**గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు కఠిన చర్యలు**

**క్రికెట్ బెట్టింగ్, మట్కా, గ్యాంబ్లింగ్ జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలి**

**రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి**

**నేరసమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్**



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: పోలీస్ శాఖ ప్రతిష్ట మరింత పెంపొందించేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా ను గంజాయి, ఇతర నిషేదిత మత్తు పదార్థాల రహితంగా చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు ముమ్మరం చేయాలని ఆదేశించారు. గంజాయి సేవించే అవకాశం ఉన్న శివారు ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా మిగతా 3పేజీలో

## జిల్లా ప్రజలకు.. ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. పంచాంగ శ్రవణం ద్వారా భవిష్యత్ పరిస్థితులను అంచనా వేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ పంచాంగ శ్రవణం చేయాలని సూచించారు.

**రంజాన్ శుభాకాంక్షలు: జిల్లా కలెక్టర్**

పవిత్రత, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల మేళవింపే రంజాన్ పర్వదినమని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసం త్యాగం, సహనశీలత, మానవతా విలువలను ప్రతిబింబిస్తుందని, ముస్లిం సోదరులు దీన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవితాల్లో ప్రతి రోజూ పర్వదినంలా మారిందని, ప్రతి ఇంటా సంతోషాల సౌరభం వ్యాపించిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరూ శాంతి, సౌభ్రాతృత్వంతో జీవించాలని, ప్రేమ, సహనంతో, ఆనందంగా ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా భగవంతుని దీవెనలు, అల్లాహ్ ఆశీస్సులు అందరిపైనా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి..!

(మొదటి పేజీ తరువాయి)



ప్రత్యేక రూములోకి తీసుకువెళ్లి విద్యార్థిని బెదిరిస్తూ నేను చెప్పినట్టు వినాలి అంటూ అమ్మాయి పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో విద్యార్థిని బిక్కుబిక్కుమంటూ భయపడి ఉపాధ్యాయుని చర నుంచి ఎలాగల తన ఇంటికి చేరుకొని తన పట్లఉపాధ్యాయుడు చేసిన వికృత చేష్టలను తన తల్లికి తెలపడంతో ఆ కన్నతల్లి మన బిడ్డ పట్ల సభ్యకరంగా వికృతి చేష్టలు చేసిన విషయాన్ని తన భర్తకు తెలియజేయడంతో విద్యార్థిని తీసుకొని పాఠశాల వద్దకు వెళ్లగా పని నిమిత్తమై అన్వర్ భాష బయటికి వెళ్లాడు పాఠశాల తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు పాపపట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు అంటూ పాఠశాల ప్రిన్సిపాల్ కు తెలపడంతో వెంటనే ఉపాధ్యాయుడు అన్వర్ భాషను పాఠశాల వద్దకు పిలిపించడంతో పాఠశాల ఆవరణంలోకి చేరుకున్న అన్వర్ భాషను చూసిన విద్యార్థిని తల్లిదండ్రులు బంధువులు కోపం కట్టలు తెంచుకోవడంతో మూకుమ్మడిగా పాప పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయుని శతకబాది దేహశుద్ధి చేశారు. ఎన్నో వ్యయ ప్రయాసాల కోరి ఉన్నత చదువుల కోసం మా బిడ్డలను మీ వద్ద చదివిస్తూ ఉంటే అభం శుభం తెలియని చిన్నారుల పట్ల ఇంతటి దుర్మార్గం లాంటి పనులు చేయడం చాలా దారుణం అని తిడుతూ చి తకబాదారు పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయుని దాడి చేయడం శృతి మించడంతో చుట్టుపక్కల వారు ఈ విషయాన్ని పోలీసులు చేరవేయడంతో విషయం తెలుసుకున్న అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ కానిస్టేబుల్ గోపాల్ మరియు పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు పాపపై వికృత చేష్టలుచేసిన ఉపాధ్యాయుడు అన్వర్ భాషను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం అన్వర్ బాషా పై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు విషయం తెలియవచినది..

## పేద ప్రజల పక్షాన నిలబడే పార్టీ తెలుగుదేశం పార్టీ

**ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం**



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధి కమ్మవారిపల్లెలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గ యువ నాయకులు చెరుకూరి రవికుమార్ నాయుడు తన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి, తెలుగుదేశం పార్టీ జెండా ను ఆవిష్కరించి, స్వర్గీయ రామారావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కటింగ్ చేశారు. అనంతరం యువ నాయకులు చెరుకూరి రవికుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పేద ప్రజల వైపు నిలుస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను పేద ప్రజల అభివృద్ధి కోసం తీసుకురావడం జరిగిందన్నారు. ఇప్పటికీ కూడా టిడిపి పేద ప్రజల పక్షాన నిలబడి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# షోకాజ్‌కు సమాదానం చెప్పు

(మొదటి పేజీ తరువాయి)

మేము పుట్టక ముందు 1959 నుంచే మాతండ్రి, మా పెద్ద నాన్న కూడా కాంట్రాక్టు పనులు చేశారు. మేము కాంట్రాక్టర్లమే. ఇందులో తప్పే మీ లేదని ఆయన స్పష్టం చేశారు. శనివారం ద్వారకానగర్‌లోని ఆయన స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ తమ వృత్తే కాంట్రాక్టర్లమని, ఇక్కడే కాదని దేశవ్యాప్తంగా ఉత్తర, దక్షిణ భారతదేశంలో చాలా చోట్ల వేలకోట్ల పనులు చేశామన్నారు. వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్న హాయంలో ఉద్దేశ్యపూర్వంగా రాజకీయ కక్షతో తన సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టారని, తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించామన్నారు. నేను కాంట్రాక్టు పనుల్లో తప్పులు చేసి వుంటే దానిపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వాలు ఉన్నాయి.. విజిలెన్స్ వంటి సంస్థలు ఉన్నాయి. అవి చర్యలు తీసుకుంటాయి. నీవు మొదట షోకాజ్ నోటీసుకు సమాధానం చెప్పు. షోకాజ్‌కు భయపడి ఏదో మాట్లాడాలని, నాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నావు. అందులో నీవే కూరుకుపోతావు జాగ్రత్త అంటూ శ్రీనివాసరెడ్డి మేయర్‌ను హెచ్చరించారు. మేయర్‌గా వుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడితే ఏదైనా చెల్లుతుందని భావించి భార్యకు, కొడుకుకు చెక్కులు రాసిస్తే కుదరదని స్పష్టం చేశారు. కార్పోరేషన్ నిధులను నీ సొంతానికి ఉపయోగించుకున్నావు. నీతోపాటు మొత్తం కార్పొరేటర్లను కూడా అవినీతిలో ఇరికిస్తున్నావు. రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్ల కంటే కడప కార్పొరేషన్‌లోనే అవినీతి తారాస్థాయికి చేరింది. అవినీతి కంపుకొడుతోంది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే మాధవిరెడ్డి ప్రస్తావించి, వెలికితీయటంతో మాకుటుంబంపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నావు. ఇది మంచి పద్ధతి కాదు. ఏదైనా వుంటే న్యాయపరంగా ఎదుర్కో. నీవు చేసిన అవినీతికి పదవి ఊడిపోవడం ఖాయం అంటూ శ్రీనివాసరెడ్డి చెప్పారు.

**మైనారిటీ మహిళకు అవకాశం ఇవ్వండి..**

మేయర్ పదవి ఊడిపోతుంది. అవినీతికి పాల్పడిన వ్యక్తిని సహించేది లేదు. ఆ తరువాత మేయర్ స్థానంలో ఎవరిని కూర్చోపెట్టుకోవాలో వారి పార్టీ ఇష్టం. ఎందుకంటే మా పార్టీకి కార్పొరేటర్ల సంఖ్య లేదు. ఆ పార్టీలో ఉంది కంద మైనార్టీ మహిళ డిప్యూటీ మేయర్‌గా కొనసాగుతున్నారు కదా!. ఆమెకు అవకాశం రావడం మంచిదే కదా!.. అంటూ శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. ఏదిఏమైనప్పటికీ అవినీతికి పాల్పడిన వ్యక్తిని మేయర్ పదవిలో కొనసాగేందుకు సహించేది లేదని స్పష్టంచేశారు.

# అవినీతి నీకే చెల్లు!

(మొదటి పేజీ తరువాయి)

నిలదీశారు. 2006లో కొనుగోలు చేసిన ఆర్‌కే సంస్థ ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించిందని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి తనకు శుక్రవారం రాత్రి నోటీసులు అందినమాట వాస్తవమేనని చెబుతూ శనివారం కార్పొరేషన్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, పవన్ తదితర కార్పొరేటర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ.. 1970 నుంచి మా కుటుంబం రాజకీయాల్లో కొనసాగుతోంది. మేజర్ గ్రామ పంచాయితీ చిన్నచౌకు ప్రాంతాన్ని సొంత కుటుంబంలా భావించి అభివృద్ధి చేయాలని సంకల్పించి పని చేస్తున్నాము. 1996లో స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్‌గా ఎన్నికయ్యాను. 2001లో నేను జడ్పీ చైర్మన్‌గా ఎన్నికైన తరువాత నాభార్య చిన్నచౌకు సర్పంచ్‌గా ఎన్నికైంది. నేను జడ్పీ చైర్మన్‌గా ఉన్నా, మేయర్‌గా ఎన్నికైనా ఏ రోజు కాంట్రాక్టు పనులు చేయాలనే ఆలోచన నాకు, మా కుటుంబానికి లేదు. అందుకే కాంట్రాక్టర్‌గా ఎటువంటి పేరు నమోదు చేయించుకోలేదు. నేను మేయర్‌గా ఎన్నికయ్యేనాటికి నా కుమారుడు అండర్‌గ్రాడ్యుయేట్. నాకు కాంట్రాక్టు పనులు చేయాలనే ఆలోచన ఉంటే నా కుటుంబ సభ్యుల పేర్లతో కాంట్రాక్టు పనులు చేసే వాడిని. కానీ తనకు అటువంటి ఆలోచన లేదన్నారు. ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డిగా కొనసాగిన సమయంలో తాను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పని చేశాను. ఆ సమయంలో రూ.20వేల కోట్ల అభివృద్ధి పనులు జరిగాయి. ఏ ఒక్క పని కూడా తాను చేయలేదన్నారు. మేయర్‌గా తాను రెండవ పర్యాయం ఎన్నికైనప్పుడు రూ.1200 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టాం. ఇందులో కూడా తాను ఏ పని చేయలేదు. కానీ నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నేను రాజకీయాల్లోకి ప్రజాసేవ చేయాలని వచ్చానే తప్ప ఆస్తులు సంపాదించాలని రాలేదని సురేష్ తెలిపారు. తాను ఇప్పటి వరకు తన పెద్దలు సంపాదించిన ఆస్తులనే అమ్ముకుని రాజకీయాలు చేస్తున్నానని చెప్పారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగిన సర్పంచ్, జడ్పీచైర్మన్, మేయర్ వంటి పదవుల్లోనే కొనసాగాను తప్ప ఇతర పదవులు కూడా తాను ఆశించలేదు. మీ నాన్న, పెద్దలు రాజగోపాల్‌రెడ్డి సిఫార్సుతో నీవు కేసికెనాల్ సబ్ కాంట్రాక్టు వర్కులు చేయలేదా?, ఆతరువాత ఒక సంస్థ పేరుపై కాంట్రాక్టు పనుల్లో అవినీతికి పాల్పడితే ఈఎన్‌సీ శివారెడ్డి నీసంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టలేదా? అంటూ శ్రీనివాసరెడ్డిని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడటం నీకు అలవాటు. ప్రజా సేవ చేయడం మాకు అలవాటు. నేను కోట్ల రూపాయలు దోచేసినట్లు నాపై తప్పుడు ఆరోపణలు చేసి కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా వుంది నీ పరిస్థితి అంటూ సురేష్‌బాబు ఎద్దేవ చేశారు. రూ. 30లక్షలు అవినీతి జరిగిందని, అందులో రూ.5 లక్షలు, రూ.10లక్షల వంతున చూపుతూ ప్రస్తుతం నోటీసులు ఇచ్చారు. దీనికి సమాధానం ఇస్తా. అయితే ఎవరు అవినీతికి పాల్పడుతూ కోట్ల రపాయలు ప్రజాధనం దోచుకుంటున్నారో ప్రజలకు తెలియవలసిన అవసరముంది. అందుకే నీ వ్యవహారాలన్ని బయటపెడతానని సురేష్ బాబు చెప్పారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో నీరు-చెట్టు పేరుతో లక్షల రూపాయలు ప్రజాధనాన్ని దోచుకున్నావు. రూరల్‌లో చేయాల్సిన పనులను అర్బన్‌లో బుగ్గవంకలో చేసి రూ.70లక్షలకు బిల్లులు పెడితే నిబంధనలకు విరుద్దంగా చేసిన పనులు కావడంతో కార్పొరేషన్ నుంచి తాము వ్యతిరేకించాము. ఆ పనులకు తిరిగి ఇప్పుడు రూ.80లక్షలు బిల్లులు ఇరిగేషన్ కింద చేసేందుకు సిద్ధమయ్యారు. ఇది అవినీతి కాదా? అంటూ మేయర్ ప్రశ్నించారు. వైయస్ ప్రభుత్వ హాయంలో నవరత్నాల కాంట్రాక్టర్లు ఉన్న విషయం తెలిసిందే.

అం దులో మీ ఆర్‌కే సంస్థ కూడా ఒకటిగా వుండి పనులు చేయాలేదా అని నిలదీశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి వద్దకు చేరి పబ్బం గడు పుకోవడం మీకు అలవాటని శ్రీనివాసరెడ్డిని ఉద్దేశించి ఘాటుగా విమర్శించారు. ఇటీవల ప్రభుత్వం అధికారంలోకి రాగానే కడపలో క్రికెట్ బోర్డు అధ్యక్షస్థానాన్ని మీ కొడుకుకు కట్టబెట్టేందుకు సభ్యులను మీరు నిర్బంధించ లేదా?, కడప పట్టణంలోని మద్యం బార్లను బలవంతంగా లాగేసుకోలేదా?, పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల వద్ద నుంచి 15 శాతం కమీషన్ తీసుకోవటం లేదా? అంటూ సురేష్‌బాబు ప్రశ్నించారు. 2019 ఎన్నికల సమయంలో నేను నామినేషన్ సంద ర్భంగా సమర్పించిన ఆఫిడఫిట్ కాఫీలు బయటకు ఎలా వచ్చాయి. రాష్ట్ర ఎన్నికల కమీషన్ మాత్రమే వీటిని బయటకు తీయాలి. కానీ ఇటీవల కొంత మంది కార్పొరేషన్ సిబ్బంది వారికి వత్తాసు పలుకుతూ వాటిని బయటపెట్టారని, వారిపై చర్యలు తీసుకోవాలని మేయర్ సురేష్‌బాబు అధికారులను కోరారు. దీనిపై తాను న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని చెప్పారు. ప్రభుత్వం నుంచి షోకాజ్ నోటీసు అందిందని, దానికి తాను సమాదానం ఇస్తానని తెలిపారు.

# ఎంపీ అవినాష్‌కు అన్నీ తెలుసు

(మొదటి పేజీ తరువాయి)

ధీమా వ్యక్తం చేశారు. వికసిత భారత్ కు కట్టుబడి ఉన్నాం. ఎంపీ అవినాష్ రెడ్డి పార్లమెంట్‌లో ఏ రోజైనా మాట్లాడాడా. అతి త్వరలో జమ్మలమడుగులో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అవుతుంది. వివేకా కేసులో మీరు ముద్దాయిలా కాదా జగన్ తేల్చాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. 2027 నాటికి గాలేరు నగరి సుజల స్రవంతి పూర్తి చేస్తాం. అభివృద్ధిలో అన్నదమ్ములు జగన్ అవినాష్ ఇద్దరూ తోడు దొంగలేనని ఆరోపించారు. ఎవరైనా చస్తేగాని జగన్మోహన్ రెడ్డి పులివెందులకు రావడం తప్ప చేసిందేమి లేదు. జనవరి 13న అభిషేక్ రెడ్డి చనిపోయినప్పుడు జగన్ పులివెందులకు వచ్చాడు. మళ్ళీ విజయశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు పులివెందులకు వచ్చాడు. అదేదో అరటి తోటల పరిశీలనకు జగనన్న పులివెందులకు రావడంతో అధికారులు పరిగెత్తి వచ్చారని అవినాష్ రెడ్డి అనడం సిగ్గుచేటు. వివేకానంద రెడ్డి హత్య విషయంలో గుండెపోటు అని ఒకసారి కోడి కత్తికేసు అని వారే అంటారు. ఆపద్దాలతో ఘోరాతి ఘోరంగా వైసిపి తయారయ్యింది. నేనే 30 ఏళ్లు ముఖ్యమంత్రి అన్నాడు, 11 సీట్లకు పడిపోయింది. రాబోయే ఎన్నికల్లో అవి కూడా వుండవు. పులివెందులకు, చిత్రావతి కిందికి నీళ్ళు కూడా ఇవ్వలేదు. జమిలి వద్దు అని ప్రతిపక్షాలు మొత్తుకుంటున్నారు. జమిలి వస్తే కూటమి ఆధ్వర్యంలో మోడీ వికసిత భారత్, ఏపీ, జమ్మలమడుగు, పులివెందులలో జరుగుతుంది.వైసిపి ప్రభుత్వంలో స్కాములు తప్ప స్కీములు లేవు.

**రాబోయే కాలంలో అన్నదమ్ములకు పదవులు ఉండవు..**

వివేకా హత్య కేసులో రాష్ట్రప్రభుత్వం స్పీడప్ చేయమని సుప్రీంకోర్టులో వేశారు. వివేకా హత్యకేసులో మీలో మీరు కొట్లాడుకుంటూ మాపైన ఆరోపణలు చేస్తున్నారు. నేను 5 రోజులు జూదం ఆడుతున్నాను అని అవినాష్ రెడ్డి నాపై ఆరోపణలు చేస్తున్నారు. నీకు పేపర్ చూసి మాట్లాడం తప్ప నీవు సొంతంగా మాట్లాడటం రాదు. జగన్, అవినాష్ రెడ్డికి ఏ స్కీం అబ్రివేషన్ కూడా తెలియదు. ఇద్దరు అన్నదమ్ములు తోడుదొంగలు. రాష్ట్రాన్ని అప్పులమయం చేసి సర్వనాశనం చేసారు. రాష్ట్రాన్ని అప్పులమయం చేసి రాష్ట్రానికి వడ్డీ కూడా కట్టలేని పరిస్థితి తెచ్చారు. రాబోయే కాలంలో జగన్‌కు ఎమ్మెల్యే, అవినాష్‌కు ఎంపీ పదవులు లేకుండా చేస్తాం.

## మైదుకూరు మున్సిపాలిటీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి. సిపిఐ



మైదుకూరు, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక పురపాలక కార్యాలయం దగ్గర నిరసన తెలియజేసి మున్సిపాలిటీ చైర్మన్, కమిషనర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి. శ్రీరాములు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్‌లు మాట్లాడుతూ మున్సిపాలిటీ మురికి కూపంగా మారిందని వీణ విజయరామరాజు కాలనీ, వెంకటసుబ్బయ్య కాలనీ, చెంచు కాలనీ అలాగే సర్వాయిపల్లి రోడ్డులోని కొన్ని వీధులు దీనికి సంబంధించి నటువంటి సిసి రోడ్లను వేసినట్లు డిపిఆర్‌లో చూపుతున్నాయని దీనిని బట్టి రోడ్లు వేయకుండా రోడ్లు వేసినట్టు, కాలువలు నిర్మించినట్టు బిల్లులు చేసుకున్నటువంటి కాంట్రాక్టర్లపై సమగ్ర విచారణ జరిపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే వీధిలైట్లు మురికి కాలువలు శుభ్రం చేయాలని అలాగే మున్సిపాలిటీలో వెంటనే దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని లేని పక్షంలో అనారోగ్యానికి ప్రజలు గురవుతారని అలాగే పలు కాలనీలలో ఇప్పటికే మంచినీటి ఎద్దడి ఏర్పడిందని నంద్యాల రోడ్డులోని రాజీవ్ గాంధీ నగర్, సీతారామచంద్ర మహబూబ్ నగర్, కడప రోడ్డులోని చివరి కాలనీలకు వెంటనే త్రాగునీటి ఎద్దడికి నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు బత్తల పీరయ్య, లక్ష్మయ్య, రాజా, నాయబ్, దానం, సుబ్బమ్మ, వెంకట లచ్చుమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీరు వృధా చేయకండి...!

**అవసరం మేరకే నీరుని వాడుకోవలెనని విజ్ఞప్తి**

**మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి**



బద్వేలు, మేజర్‌న్యూస్ : వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీరు వృధా చేయరాదని అవసరం మేరకే వాడుకోవలెనని మున్సిపాలిటీలోని ప్రజలను మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు. పురపాలక కార్యాలయం నందు వార్డు అమెనిటీస్ సెక్రెటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ కుళాయిలను గుర్తించి వాటిని తక్షణమే రెగ్యులర్ చేయించాలన్నారు. రెగ్యులర్ చేయించుకొని పక్షంలో కుళాయిలు తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పించలన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా మసీదుల దగ్గర ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా వారికిమౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వార్డులతో వారీగా లైటింగ్ సిబ్బంది వార్డులలో తిరుగుతూ లైటింగ్ సమస్య లేకుండా చూడాలన్నారు. కొంత మంది పురపాలక సంఘం ద్వారా అందించే త్రాగునీరు మునిసిపాలిటీ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణ పనులకు, స్లాబ్, క్యూరింగ్ ఇతర నిర్మాణ పనులకు వాడుతున్నట్లు తెలిసింది. అలా ఎవరైనా మునిసిపాలిటీకి సంబంధించి నీరు వినియోగించిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్రహ్మంసాగర్ నుండి మునిసిపాలిటీ అందించే త్రాగునీటిలో తగు మోతాదులో క్లోరిన్ వుండడం వలన సదరు నీటిని స్లాబ్, క్యూరింగ్ ఇతర ఎలాంటి నిర్మాణ పనులకు వాడిన ఇనుము, సిమెంట్ తదితర వాటితో రియాక్షన్ జరిగి ఇంటి నిర్మాణాలు త్వరగా పాడవుతాయని స్లాబ్ పెలుసులు ఊడిపడటం, గోడలు ఉర్లీ పడటం)నీరు సరఫరా చేయు సిబ్బంది నిత్యం తిరుగుతూ ప్రజలకు పై విషయాల అవగాహన కల్పించి ఎవరైతే అట్లు కనెక్షన్ తీసుకున్నరో ఆ కుళాయి కనెక్షన్ లు తక్షణమే తొలగించాలన్నారు. పురపాలక సంఘానికి చెందిన అన్నీ రకాల పన్నులు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ తో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ లు మహేష్ , బాబు మరియు అమెనిటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు

# పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

నిఘా పెంచాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మిస్సింగ్ కేసులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, త్వరితగతిన ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, మట్కా జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, అలాగే బెట్టింగ్ యాప్స్ పై చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాలను క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియచేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని, గతంలో ప్రమాదాలు జరిగిన బ్లాక్ స్పాట్స్, హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సి.సి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మలుపుల వద్ద అతి వేగం, వేగ నియంత్రణ లేకపోవడం వల్ల అధికంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని జిల్లా ఎస్.పి గారు ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ధాబాలు, హెూటళ్లు, లాడ్జిలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్ లలో తనిఖీలు నిర్వహించాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలూ, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి గస్తీ ని పెంచాలని ఆదేశించారు. గతంలో చోరీ కేసుల్లో సొత్తు త్వరితగతిన రికవరీ చేయాలన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని, మరోమారు నేరాలకు పాల్పడకుండా చూడాలని తెలిపారు. నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లోని ముళ్లపొదలను తొలగించేలా సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐ లు పాల్గొన్నారు.

**ప్రశంసా పత్రాలు అందచేసి అభినందించిన జిల్లా ఎస్పీ..**

విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ప్రశంసా పత్రాలు అందచేసి అభినందించారు. ప్రశంసా పత్రాలు అందుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలు:

కె.వెంకటేశ్వర రావు, డి.ఎస్.పి జమ్మలమడుగు,
పి.భావన, డి.ఎస్.పి ప్రొద్దుటూరు
సి.భాస్కర్ రెడ్డి, సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్
జి.ఓబులేసు, సి.ఐ చిన్నచౌకు
బి.రామకృష్ణ, సి.ఐ కడప వన్ టౌన్
ఎం.మధుమల్లేశ్వర రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్
నాగభూషణం, బద్వేలు రూరల్ సి.ఐ
జె.శివశంకర్, మైదుకూరు రూరల్ సి.ఐ
జె.చంద్రశేఖర్, ఎస్.ఐ బి.మఠం
ఎన్.సి నారాయణ రెడ్డి పి.సి 2814, కడప వన్ టౌన్ పి.ఎస్
టి.కిరణ్ కుమార్, పి.సి 995, కడప వన్ టౌన్ పి.ఎస్
పి.ఖాదర్ హుస్సేన్, పి.సి 2756, చిన్నచౌకు పి.ఎస్
పి.వి శ్రీనివాసులు, పి.సి 1640, చిన్నచౌకు పి.ఎస్
ఎస్.కె జిలాని బాషా, పి.సి 3256, కమలాపురం పి.ఎస్
జె.గంగాధర్ రెడ్డి, పి.సి 1363, కమలాపురం పి.ఎస్
పి.సుబ్బారాయుడు, పి.సి 1558, సింహాద్రిపురం పి.ఎస్
ఏ.శివప్రసాద్, పి.సి 136, ఎర్రగుంట్ల పి.ఎస్
కె.దేవదాస్, హెచ్.సి 1987, జమ్మలమడుగు పి.ఎస్
ఎస్.డి రియాజ్, పి.సి 2906 , జమ్మలమడుగు పి.ఎస్
పి.నాగేంద్ర, పి.సి 858, జమ్మలమడుగు పి.ఎస్
ఎం.రవీంద్ర, పి.సి 416, ప్రొద్దుటూరు టూ టౌన్ పి.ఎస్
ఎస్.ఎం బాషా, పి.సి 137, ప్రొద్దుటూరు టూ టౌన్ పి.ఎస్
సి.శివ శంకర్ రావు, పి.సి 988, బద్వేలు పి.ఎస్
శ్రీ టి.శేఖర్ బాబు, పి.సి 1602 అట్లూరు పి.ఎస్
ఎన్.మధుసూదన్ రెడ్డి, పి.సి 2687, దువ్వూరు పి.ఎస్
శ్రీనివాసులు, ఏ.ఎస్.ఐ, సి.సి.ఎస్, కడప.
ఈ.డి.ఐ భాస్కర్, హెడ్ కానిస్టేబుల్, సి.సి.ఎస్, కడప.
బాలచంద్ర, పి.సి 342, కడప వన్ టౌన్ పి.ఎస్

## ముద్దనూరులో టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆదేశాల మేరకు ముద్దనూరులో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివరామిరెడ్డి, రంగారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, చంద్ర, కిరణ్ కుమార్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సాయి, శేఖర్, ఆది, బాబు, అబ్దుల్ సత్తార్, శంకర్, రాజా, తదితరులు పాల్గొనడం జరిగింది.

## వేముల మండల ప్రజలకు ఉగాది రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ**



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని ప్రజలకు రైతులకు అధికారులకు అనదికారులకు, మండలం లోని ప్రతి ఒక్క కుటుంబానికి విశ్వ వసునామ సంవత్సర చైత్రమాసం ఉగాది, పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు లను వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ శనివారం తెలిపారు. వేముల మండలం లోని స్థానిక బచయ్యగారి పల్లి లో ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ అని,తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది అని, కాబట్టి ఇది తెలుగు వారి పండుగ గా గుర్తింపు వచ్చింది అని అన్నారు. ఈ సందర్భంగా వేముల మండలం లోని ప్రతి ఒక్కరికీ విశ్వ వసునామ సంవత్సర చైత్రమాసం ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మండలం లో ఉన్న ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.వేముల మండలం లో ఈ విశ్వ వసునామ సంవత్సర చైత్రమాసం సంవత్సరంలో అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములు, అవ్వాతాతలు, విద్యార్థులు, రైతులు అందరికీ మంచి జరిగి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు కోరారు.

## తెలుగుదేశం పార్టీ 43 ఆవిష్కరణ దినోత్సవం.. జండా ఆవిష్కరణ..

**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామపంచాయతీలో 43 వ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. బద్వేల్ నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త కే రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ మరియు కేక్ కటింగ్ చేసినారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బిజివేముల రోశిరెడ్డి మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి దామిరెడ్డి పోల్ రెడ్డి టిడిపి నాయకులు గురవయ్య ఎంపీపీ స్కూల్ చైర్ పర్సన్ బిజివేముల భాస్కర్ రెడ్డి యూత్ నాయకులు ఒడ్డెపోగు తిమోతి ప్రసన్న కుమార్ ఎంపీయూపీ స్కూల్ చైర్మన్ ఓ అగస్టిన్ టిడిపి నాయకులు . కార్యకర్తలు. పాల్గొన్నారు

## 12వ పిఆర్సీ కమీషన్‌ను వెంటనే నియమించాలి

**ఎఎస్సీ పరీక్షా విధులలో ఉపాధ్యాయులను వేధించడం తగదు**

**ఎమ్మెల్సీ యం.వి. రామచంద్రా రెడ్డి**



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ఏర్పడి 10నెలలు అయినప్పటికీ కూడా ఉద్యోగస్థులకు, ఉపాధ్యాయులకు సంబంధించిన 12వ పిఆర్సీ కమీషను ఇంకా ఏర్పాటు. చేయలేదు. వెంటనే ఏర్పాటు చేసి, కొత్త పిఆర్సీని ప్రకటించాలని అంతలోపల ఉద్యోగస్థులకు ఇవ్వవలసిన 'ఐ.ఆర్.' ను 25% తగ్గకుండా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి. ఉద్యోగస్థులకు రావల్సిన '4 డి.ఏ' లు ఇంతవరకు పెండింగ్ ఉన్నవి. వాటిని కూడా వెంటనే విడుదల చెయాలని ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎస్.ఎస్.సి. పరీక్షలలో రాష్ట్ర వ్యాప్తంగా సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను విధులలోకి తీసుకోవలెను. ఎవరో చేసిన తప్పులకు ఉపాధ్యాయులను బలి చేయడం సరికాదు. శ్రీకాకుళం, వల్లూరు, వేంపల్లె (వైఎస్సార్ జిల్లా) ఇతర ప్రాంతాలలో ఎవరో చేసిన తప్పులకు ఉపాధ్యాయులు బలయ్యారు. ఈ విషయాల మీద ప్రభుత్వం అసలైన దోషులను శిక్షించాలే కాని, ఉపాధ్యాయు లను సస్పెండ్ చేసి జైలుకు పంపడం సరియైన పద్ధతి కాదు. ఇలాంటి చర్యల వలన ఉపాధ్యాయులు పరీక్షా విధులు నిర్వహించాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. రాబోవు పరీక్షలకైనా ఇలాంటి తప్పిదాలు ఎక్కడా జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

# టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం

### జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్




**మైదుకూరు, మేజర్ న్యూస్ :** స్వర్గీయ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రభంజనం సృష్టించారని, ప్రజలకు అనేక సంక్షేమ పథకా లను అందించిన వ్యక్తి ఎన్టీఆర్దేనని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యా దవ్ తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు నేడు పండుగ దినమన్నారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రజల్లో రాజకీయ చైతన్యం రావడం జరిగిందన్నారు. టిడిపి నన్ను గుర్తించి అవకాశం ఇవ్వడం వల్ల నేడు నేను రాజకీయాల్లోకి రావడం ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందన్నారు. మార్చి నెలలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం మరుసటి రోజు ఉగాది ఆ మరుసటి దినం రంజాన్ పండుగ రావడం విశేషమన్నారు. మైదుకూరుకు డ్రైనేజీ, సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల కోసం 120 కోట్ల నిధులు సీఎం మంజూరు చేశారన్నారు. గత సంవత్సరం ఈ సమయంలో నీటి కి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఇంటిం టికి నీరు అందించే కార్యక్రమంలో భాగంగా 99 కోట్ల రూపాయలు తెదేపా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన మైదుకూరు నియోజకవర్గం ప్రజలకు అభివృద్ధి చేసి చూపించడమే నా ధ్యేయమన్నారు. గతంలో దౌర్జన్యంగా రాజకీయం చేసేవారని నేడు న్యాయంగా పరిపాలన చేస్తున్నామన్నారు. కడప జిల్లాలోనే మైదుకూరు నియోజకవర్గము బ్రహ్మంగారి మఠంకు నవోదయ స్కూల్ రావడం విశేషమన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని స్మశానాలకు కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయని త్వరలో పనులు మొదలవుతాయన్నారు. అలగనూరు రిజర్వాయర్లు మూడు టీఎంసీల నీటిని నిల్వ ఉంచితే.. కేసీ రైతులు ఇరుకారు పంట పండించుకోవచ్చునన్నారు. అలగనూరు రిజర్వాయర్ 36 కోట్ల రూపాయలు కావాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. నాయకులు, మీడియాతో త్వరలో సందర్శిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు దాసరి బాబు, ధనపాల జగన్, ఏపి రవీంద్ర. పాశం మారుతి తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మలమడుగు సురేష్ కుమార్ కడప బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కోశాధికారిగా ఎన్నిక



**జమ్మలమడుగు (కడప) మేజర్న్యూస్:** కడప న్యాయవాదుల సంఘం ఎన్నికలలో జమ్మలమడుగు వాసి అయిన సురేష్ కుమార్ కోశాధికారిగా ఎన్నిక కావడం పట్ల జమ్మలమడుగు స్నేహితులు మిత్రులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. సురేష్ కుమార్ న్యాయవాద వృత్తి పట్ల నిబద్ధతతో నిజాయితీతో కృషి చేస్తూ ప్రజల పట్ల అంకితభావంతో ఉంటూ పనిచేసేవాడని అందరి ఆదరాభిమానాలు చేకూరేవాడని అన్నారు. ఇటువంటి పదవులు మరెన్నో సాధించాలని ఆయనకు మిత్రమండలి శుభాకాంక్షలు తెలిపారు.

# ముగిసిన తిరుమల తిరుపతి ధార్మిక కార్యక్రమాలు




**చాపాడు, మేజర్న్యూస్ :** మండల పరిధిలోని సీతరామాపురం రామాలయం నందు 25వ తేదీ నుండి ప్రారంభమైన టీటీడీ ధార్మిక కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. ధార్మిక ఉపన్యాసాలు,కుంకుమ పూజా, భజనలు ప్రోగ్రాం అసిస్టెంట్ గోపిబాబు ఆధ్వర్యంలో జరిగాయి. చాపాటి వెంకట సుబ్బారెడ్డి ఉపన్యాసాలు భక్తులను ఆకట్టు కున్నాయి.భక్తులు భక్తి శ్రద్దలతో కుంకుమ పూజా నిర్వహించి పరవశించారు.ఈ కార్యక్రమంలో రామ మోహన్ రెడ్డి,చిన్నకేశవ రెడ్డి, పాపిరెడ్డి,రాజ శేఖర్ రెడ్డి, చెన్నారెడ్డి, స్వాతి, రాజేశ్వరి, ఓబులమ్మ, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు తిరుపతి తిరుపతి దేవస్థానం వారికి ధన్యవాదాలు తెలిపారు. అర్చకులు లక్ష్మీనారాయణ కుంకుమ పూజ నిర్వహించారు.

# వంగత వైయస్సార్‌కు ఘన నివాళులు



**వేంపల్లె, మేజర్న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి నూతనంగా ఎన్నికైన జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల. రామ గోవిందరెడ్డి ఘనంగా నివాళులర్పించారు. జడ్పీ చైర్మన్‌గా ఎన్నికైన నేపథ్యంలో శనివారం ఆయన ఇడుపులపాయను సందర్శించారు. అనంతరం వైయస్సార్ ఘాట్ లోని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద పుష్పగుచ్చాలను ఉంచి నమస్కరించుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బ్రహ్మంగారి మఠం మండలం నుంచి జడ్పిటిసి కి బి ఫారం ఇవ్వడంతో నేను నా స్థానాన్ని గెలుచుకున్నాను అని తెలిపారు. ఇందుకు జిల్లా పరిషత్ చైర్మన్‌గా నాకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు. 2006 కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీటీసీకి బీఫార్మ్ ఇచ్చిన మహానుభావుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆ తర్వాత 2014,2019 లో రెండు దఫాలుగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోరిక మేరకు జడ్పిటిసిగా పదవులు వరించినట్లు చెప్పారు. బ్రహ్మంగారి ఆశీస్సులు, గండి వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో జడ్పీ చైర్మన్ పీఠానికి ఓసి జనరల్ రావడం నేను పోటీ చేయడంతో నాకు ఈ అవకాశం కలగడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం వలన దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ ఆశీస్సులు పొందేందుకు ఇడుపులపాయకు వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ బాలయ్య యాదవ్, వైఎస్ఆర్సిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు సంబటూరు ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసిలు బైక్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఎంపీపీ రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్ భాష, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, ఆగ్రోస్ చెన్న కృష్ణారెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, సచివాలయాల జేఏసీ కన్వీనర్ లోమడ రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ ఆటోను ఢీకొన్న బైక్

### ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు



**యర్రగుంట్ల మేజర్న్యూస్ :** ఉగాది పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులకు కొత్త వస్త్రాలు కొనుగోలు చేసి ఇంటికి బైక్ పై వెళ్తున్న సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. పూర్తి వివరాల్లోకి వెళితే తొండూరు మండలం మల్లెల గ్రామంలో నివసిస్తున్న శివశంకర్,మాన వెంకటరమణ అను ఇద్దరు ఎపి 39 ఎస్బి 2165 యూనికాన్ బైక్ లో ప్రొద్దుటూరుకు వెళ్లి ఉగాది పండుగ సందర్భంగా వీరికి వీరి పిల్లలకు నూతన వస్త్రాలు కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా పోట్లదుర్తి గ్రామంలో నడిగడ్డ శివాలయం వద్దకు రాగానే ముందు వెళ్తున్న ఆక్సిజన్ గ్యాస్ సిలిండర్ల ఆటో ను వెనక వైపు నుంచి స్పీడ్ గా వచ్చి గుద్దగా ఇరువురు కి తీవ్ర గాయాలయ్యాయి, వీరిలో ఒకరికి కాలు విరగగా, రెండో అతనికి చెయ్యి ఇరిగినది వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనలో చంద్రబాబు

### ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం
### పార్టీ జెండాను ఆవిష్కరించిన నాగేశ్వర రెడ్డి



**వల్లూరు మేజర్న్యూస్:** తెలుగువారి ఆత్మగౌరవం ప్రజల కోసం ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం అని వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర రెడ్డి అన్నారు, తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం మండల పరిధిలోని వల్లూరులో పార్టీ జెండాను ఎగరవేశారు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయ సాధనలో ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారన్నారు, ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన వేడుకగా నిర్వహించారు, పెద్దలేబాక పంచాయతి పరిధిలోని చిన్న నాగిరెడ్డిపల్లె గ్రామంలో టిడిపి బూతు ఇంచార్జి ఎల్లప్పగారి రామచంద్ర రెడ్డి, దిగువ పల్లె గ్రామంలో టిడిపి నాయకుడు సుధామదన్ మోహన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు, ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ ఎంపీటీసీ బసిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఏ ఓబాయపల్లి టిడిపి నాయకుడు పుత్తా ఈశ్వర్ రెడ్డి, కడప పార్లమెంటు టిడిపి తెలుగు యువత కార్యదర్శి కొప్పుల చిట్టిబాబు, కల్లూరు మధుసూదన్ రెడ్డి, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దూరి సురేష్, రాజేష్, సుమన్, రామకృష్ణాడు, బూతు ఇంచార్జి మామిళ్ళ చెన్నారెడ్డి, ఓబులేష్ యాదవ్, బసిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ రసూల్, సురేంద్రనాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి, రాముడు, సుబ్బయ్యతో పాటు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పునాది దాటిన ఆలయ నిర్మాణ పనులు

### గ్రానైట్‌తో అద్భుతంగా నిర్మాణం



**రాజుపాళెం,మేజర్న్యూస్:** త్రేతాయుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాల శ్రీసంజీవరాయ స్వామి ఆలయ పునః నిర్మాణ పనులు పునాది పనులు పూర్తి చేసుకొని నాలుగు అడుగుల మేర గ్రానైట్ తో ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి ఈ ఆలయ నిర్మాణానికి దేవాదాయ శాఖ ఆలయ నిధులతో కలిపి రూ 3.55 కోట్లు మంజూరు చేసింది పాత ఆలయాన్ని తొలగించి నూతనంగా గ్రానైట్ రాయితో గర్భాలయం అంతరాలయం మహా మండపం నిర్మాణాలు జరుగుతున్నాయి..పక్కనే ఉన్న పురాతన శ్రీ చెన్నకేశవస్వామి ఆలయపునః నిర్మాణానికి ప్రొద్దుటూరు ఎమ్మెల్యేనంద్యాలవరదరాజులరెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారుఆ మేరకు శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునఃనిర్మాణానికి రూ 3.60 కోట్లు రెండు ఆలయాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ40 లక్షలతో అంచనాలు రూపొందించారు తొందరలోనే ఈ ఆలయానికి నిధులు మంజూరు కానున్నాయి శ్రీ సంజీవరాయ స్వామి ఆలయం తరహాలోనే శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునఃనిర్మాణం డిజైన్ చేశారు.

## వైభవంగా శ్రీ క్రోధినామ సంవత్సర పూజా కార్యక్రమాలు..!



**బద్వేల్, మేజర్ న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీ స్వామి దేవస్థానం నందు శ్రీ క్రోధినామ సంవత్సరం చివరి రోజు మరియు అమా వాస్య సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక విభూది అభిషేకం మరియు పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది పెంచలయ్య స్వామి తెలిపారు. అమావాస్య శనివారం అలాగే సంవత్సరం చివరి రోజు సందర్భంగా స్వామి వారు శివకేశవ రూపంలో భక్తుల కు దర్శనం ఇచ్చారుతదనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు విభూది ప్రసాదం అందించటం జరిగినది, అన్నదాన కైంకర్యం నిర్వహించడం జరిగినది, నిర్వహించినవారు శ్రీ లాస్య మొబైల్స్ అధినేత సత్తారు.కృష్ణయ్య ధర్మపత్ని భాగ్యమ్మ వీరి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# 2025 శ్రీ విశ్వావసు నామ సంవత్సర ప్రాముఖ్యత



పులివెందుల మేజర్ న్యూస్ 2025 తెలుగు క్యాలెండర్ ప్రకారం, ప్రతి ఏడాది చైత్ర మాసం శుక్ల పక్షం పాడ్యమి తిథి నాడు తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఈ ఏడాది మార్చి 30వ తేదీ ఆదివారం రోజున ఉగాది పండుగ జరుపుకోనున్నారు. ఈసారి వచ్చే ఏడాదిని శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అంటారు. అంటే దీనర్థం విశ్వానికి సంబంధించింది. ఈ కాలంలో ఆదాయం పుష్కలంగా లభించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ కొత్త ఏడాదిలో అనేక మందికి శుభ ఫలితాలు రానున్నాయి. ముఖ్యంగా వ్యాపారులకు మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంది. మీ కుటుంబ జీవితంలోనూ సంతోషంగా ఉంటుంది. దేశాల మధ్య వైరం, యుద్ధ వాతావరణం నుంచి ఉపశమనం లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పండితులు చెబుతున్నారు. ఈ సందర్భంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సరం గురించి, ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి కొన్ని ఆసక్తికరమైన విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

2025 శ్రీ విశ్వావసు నామ సంవత్సర ప్రాముఖ్యతలేంటి.. ఆదాయం అమాంతం పెరుగుతుందా?

హిందూ పంచాంగం ప్రకారం, శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అంటే ఏమిటి.. ఉగాది పండుగ చేసే పచ్చడికి ఎందుకంత ప్రాముఖ్యత ఇస్తారు. పంచాంగం విశిష్టతలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...

తెలుగు క్యాలెండర్ ప్రకారం, ప్రతి ఏడాది చైత్ర మాసం శుక్ల పక్షం పాడ్యమి తిథి నాడు తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఈ ఏడాది మార్చి 30వ తేదీ ఆదివారం రోజున ఉగాది పండుగ జరుపుకోనున్నారు. ఈసారి వచ్చే ఏడాదిని శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అంటారు. అంటే దీనర్థం విశ్వానికి సంబంధించింది. ఈ కాలంలో ఆదాయం పుష్కలంగా లభించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ కొత్త ఏడాదిలో అనేక మందికి శుభ ఫలితాలు రానున్నాయి. ముఖ్యంగా వ్యాపారులకు మంచి లాభా లు వచ్చే అవకాశం ఉంది. మీ కుటుంబ జీవితంలోనూ సంతోషంగా ఉంటుంది. దేశాల మధ్య వైరం, యుద్ధ వాతావరణం నుంచి ఉపశ మనం లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పండితులు చెబు తున్నారు. ఈ సందర్భంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సరం గురించి, ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి కొన్ని ఆసక్తికరమైన విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం.

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ప్రాముఖ్యతలేంటి.. ఆదాయం అమాంతం పెరుగుతుందా?

**ఉగాది అంటే..**

శాస్త్రాల ప్రకారం, "ఉగ" అంటే నక్షత్ర గమనం లేదా జన్మ, ఆయుష్ అనే అర్థాలు కూడా ఉన్నాయి. వీటికి ఆది ఉగాది. అంటే విశ్వంలోని జీవకోటి రాశుల ఆయుష్షుకు తొలి రోజు ఉగాది. ఇంకో కథనం ప్రకారం, 'యుగం' అంటే రెండు లేదా జంట అని అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయణాల మధ్య సంయుతం యుగం (ఏడాది) కాగా, ఈ యుగానికి ఆది ఉగాది అవుతుందని పండితులు చెబుతున్నారు. ఉగాది నుంచే వసంత ఋతువు ప్రారంభమవుతుంది.

పురాణాల ప్రకారం, చైత్ర మాసం శుక్ల పక్షం శుద్ధ పాడ్యమి తిథినాడు ఉగాది రోజున సృష్టి ప్రారంభమైనట్లు పండితులు చెబుతారు. వేదాలను తస్కరించిన సోమకుడిని హతమార్చి మత్స్యావతారంలో ఉండే విష్ణువు వేదాలను బ్రహ్మ దేవుడికి అప్పగించిన శుభ తరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం "ఉగాది" ఆచరణలోకి వచ్చిందని మంది నమ్ముతారు. చైత్ర శుక్ల పాడ్యమి తిథి నాడే ఈ విశాల ప్రపంచాన్ని బ్రహ్మదేవుడు సృష్టించినట్లు పండితులు చెబుతారు. అందుకే సృష్టి ఆరంభానికి సంకేతంగా ఉగాది జరుపుకుం టారు.

ఉగాది అంటే అందరికీ టక్కున గుర్తొచ్చేది ఉగాది పచ్చడి. ఆరు రుచుల కలయికతో ఉండే ఈ పచ్చడి తెలుగు వారందరికీ ఎంతో ప్రత్యేకం. తీపి, కారం, పులుపు, వగరు, చేదు, ఉప్పు అనే షడ్రుచుల కలయిక జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలు, మంచి, చెడుల గురించి వివరిస్తుంది. ఈ పచ్చడిలో చెరకు, అరటిపండ్లు, మామిడికాయలు, వేపపువ్వు, చింతపండు, జామకాయలు, బెల్లం వంటి వాటిని తప్పని సరిగా వాడతారు. అదే విధంగా ఉగాది రోజునే పంచాంగ శ్రవణం, గోపూజ, ఏరువాక ఆచారాలను పాటిస్తారు.

# అధిక డిపాజిట్ కారణంగా మళ్లీ వాయిదా పడ్డ బస్టాండ్ వేలం పాట

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు గ్రామపంచాయతీ కి సంబంధించిన బస్టాండ్ వేలంపాటకు అధిక డిపాజిట్ పెట్టిన కారణం గానే వేలంపాటకు ఎవరు ముందుకు రాలేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ బస్టాండ్ వేలం పాటకు సర్కార్ వారి వేలంపాట గా 10 లక్షల నుండి వేలం పాట మొదలు కానున్న కారణంగా అది ఎక్కువ మొత్తంగా ఆసక్తి గలవారు అభిప్రాయపడుతున్నారు. తిరిగి అంత ఎక్కువ మొత్తం ఆ బస్టాండ్ వేలం పాట నుండి వసూలు కాదని భావిస్తూ, వేలంపాటలో పాల్గొనేందుకు ఎవరు డిపాజిట్ చెల్లించి ముందుకు రావడం లేదు. ఈ అభిప్రాయాలు వేలం పాటలో పాల్గొనాలనే ఆసక్తిగల వారి నుండి వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ అంత మొత్తం డిపాజిట్ చేసి వేలం పాట పాడిన, తిరిగి ఆ మొత్తాన్ని వసూలు చేసుకోలేమని ఆసక్తి గల వారు అనుకుంటున్నారు. ఫలితంగా బస్టాండ్ వేలం పాటను పాడేందుకు ఎవరు డిపాజిట్ చెల్లించలేదు. దీంతో ఈనెల 28వ తేదీన జరగాల్సిన బస్టాండ్ వేలం పాట వాయిదా పడింది. అనంతరం అధికారులు తిరిగి 29వ తేదీ ఉదయం వేలంపాట నిర్వహించారు. అప్పుడు కూడా ఎవరు డిపాజిట్ కట్టకపోవడంతో వేలంపాట వాయుదా పడింది. తిరిగి అదే రోజు సాయంకాలం 3 గంటలకు వేలంపాటను నిర్వహించినప్పటికీ ఎవరు ముందుకు రాకపోవడం, డిపాజిట్ చెల్లించకపోవడంతో మూడోసారి కూడా ముద్దనూరు బస్టాండ్ వేలంపాట వాయిదా పడింది. గత సంవత్సరం 2024- 25 కు సంబంధించి ఈ బస్టాండ్ వేలంపాట కు సర్కారు వారి వేలంపాట ఎనిమిది లక్షల 25 వేలు ఉండడం జరిగింది. దీనికి ముందు 2023 -24సంవత్సరానికి సంబంధించి ఈ బస్టాండ్ వేలంపాటకు సర్కారు వారి పాట ఆరు లక్షలా ఐదు వేలు ఉండేది. ప్రస్తుత 2025- 26 సంవత్సరానికి ఈ బస్టాండ్ వేలంపాటకు సర్కారు వారి పాట 10 లక్షల నుండి ప్రారంభం కానున్నట్లు నిర్ణయించడంతో అది ఎక్కువ మొత్తంగా భావించి ముందుకు రావడం లేదు. ఫలితంగా ముద్దనూరు గ్రామపంచాయతీ వారు ముద్దనూరు బస్టాండ్ కు నిర్వహించిన బస్టాండ్ వేలంపాట మూడుసార్లు వాయిదా పడింది. ఈనెల 28న ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటల్లో కేవలం ఒక్క జంతువధశాలకు మాత్రమే వేలంపాట జరిగింది. బస్టాండ్ వేలంపాట వాయిదా పడింది. ఎవరు డిపాజిట్ కట్టని కారణంగా వాయిదా పడడం జరిగింది. దీంతో ముద్దనూరు బస్టాండ్ వేలం పాట జరగకుండా పోతోంది.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డిఎల్‌పిఓ

జమ్మలమడుగు మేజర్ న్యూస్: ప్రజలు తమ ఇండ్లలోని చెత్తా చెదారాలు బయట ప్రదేశాల్లో వేయకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిఎల్‌పిఓ తిమ్మక్క పేర్కొన్నారు. ఈ రోజు జమ్మలమడుగు మండల పరిధిలోని మోరగుడి గ్రామ పంచాయతీలో ఇంటింటికి తిరిగి తడి చెత్త, పొడి చెత్త విభజించి పారిశుధ్య కార్మికులకు అంద చేయాలని సూచించారు. ఈ సందర్భంగా డివిల్పిఓ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మీదకు స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మోరగుడి గ్రామ పంచాయతీలోని ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంత ప్రజల్లో పరిశుభ్రతపై ప్రజలు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇంటి ఆవరణంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలు వ్యాప్తి చెందించే దోమలు పెరగవని అప్పుడే ప్రజలు ఆరోగ్యం గా ఉంటారని




సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రదానం చేసే రాష్ట్రస్థాయి 2025 ఉగాది పురస్కారాలకు గాను సాహిత్య విభాగంలో యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సహాయ పరిశోధకులు గా పనిచేస్తున్న డా.చింతకుంట శివారెడ్డి ఎంపిక అయ్యారు. వీరు రాయలసీమ అస్తిత్వ దిశగా పలు రచనలు చేశారు. 150కిపైగా పరిశోధన వ్యాసాలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. పలు అంతర్జాతీయ, జాతీయ సదస్సులలో 20.కి పైగా పత్ర సమర్పణలు చేశారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో ముద్రించిన 30కి పైగా పుస్తకాలకు సహ సంపాదకత్వం వహించారు. పురస్కారానికి ఎంపికయిన సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయ బాధ్య ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, కుల సచివులు ఆచార్య పి.పద్మ, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, సిబ్బంది అభినంద నందనలు తెలిపారు.

# తెలుగు దేశం కాదు, ఇంగ్లీష్ దేశం

## డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి

వేంపల్లె, మేజర్ న్యూస్: తెలుగు జాతి ,తెలుగు భాష, తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం 43 సంవత్సరాల క్రితం 1982 మార్చి 29 వ తేదీన స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించారు. ఎన్.టి.ఆర్ వున్నంత కాలం అటు రాష్ట్రంలో, ఇటు తెలుగు దేశం పార్టీ లో ఆ స్ఫూర్తి కొనసాగింది. ఎన్. టి.ఆర్.మరణానంతరం అటు రాష్ట్రం లో,ఇటు పార్టీలో ఆ స్ఫూర్తి రివర్స్ అయింది. తెలుగు దేశం ఇంగ్లీష్ దేశం గా తయారయింది.ఆంధ్రప్రదేశ్ ఆంగ్ల ప్రదేశ్ గా తయారయింది.తెలుగు వద్దు - ఇంగ్లీష్ ముద్దు, అమ్మ వద్దు-మమ్మీ ముద్దు, నాన్న వద్దు - డాడీ ముద్దు అన్న విధంగా పరిస్థితి తయారయింది. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ లో వైకాపా ప్రభుత్వం పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జీవో 85 జారీ చేసింది.ఆ జీవో ఇప్పటికే అలాగే వుంది. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. 5,64,064 మంది విద్యార్థులు ఇంగ్లీష్ మాధ్యమంలో పరీక్షలు రాస్తుండగా,కేవలం 51,069 మంది తెలుగు మాధ్యమం లో రాస్తున్నారు. దీనినిబట్టి రాష్ట్రంలో తెలుగు దుస్థితి తెలుస్తోంది.నేతి బీరకాయలో నెయ్యి ఉండదు, తెలుగు దేశంలో తెలుగు వుండదు అన్నట్లుంది. 2047 నాటికి స్వర్ణాంధ్ర గురించి ముఖ్య మంత్రి మాట్లాడుతున్నారు. పరిస్థితి చూస్తూ ఉంటే ఈ లోపలనే ఆంగ్ల ప్రదేశ్ గా మారుతుం దేమో అన్న భయం కలుగుతుంది.ముఖ్యమంత్రి కి ఎన్.టిఆర్ పట్ల,తెలుగు భాష పట్ల,తెలుగు జాతి పట్ల గౌరవం వుంటే జీవో 85ను రద్దు చేయాలి. తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉన్నత చదువులు, ఉద్యోగాలలో 3శాతం అదనపు మార్కులు కలపాలి. తెలుగు దేశం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వంపై నిర్ణయాలు ప్రకటించాలి.

# ప్రభుత్వం దృష్టికి పలు సమస్యలు : విజయ జ్యోతి

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఈ-కేవైసీ అప్‌డేట్ గడువు పొడిగింపు రేషన్ కార్డు దారుల ఈ-కేవైసీ అప్‌డేట్ గడువు మార్చి 31, 2025న ముగుస్తుంది. ప్రజల సౌలభ్యం కొరకు ఈ గడువును మరింత కాలం పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఆశా వర్కర్ల హామీలను నెరవేర్చాలి. ప్రభుత్వ ఉద్యోగుల స్థాయిలో సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు న్యాయమైన వేతనం, ఇతర హక్కులు అందించాలని కోరుతున్నాం. స్మార్ట్ మీటర్ల వ్యవస్థాపనను తక్షణమే ఆపాలి ప్రజలపై ఆర్థిక భారం పెంచే స్మార్ట్ మీటర్ల వ్యవస్థాపనను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ బాధ్యతారాహిత్యంతో పదవ తరగతి ప్రశ్నపత్రాలు లీక్ అవుతున్నాయి. సంబంధిత యాజ మాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి. కానిస్టేబుల్ ప్రధాన పరీక్షల తేదీ ప్రకటించాలి. పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులు ఆందోళన చెందకుండా వారి పరీక్ష తేదీని త్వరగా ప్రకటిం చాలని డిమాండ్ చేస్తున్నాం.

**ఉగాది పర్వదిన శుభాకాంక్షలు**

కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి 2025 సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ పవిత్ర సందర్భంలో రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యం, ఆనందం, శాంతి, సంపద కలగాలని కోరుకుంటున్నారు. ఉగాది నూతన ఆశలతో, కొత్త విజయాలతో ముందుకు సాగే ఉత్సాహాన్ని అందించాలని ఆమె ఆకాంక్షించారు.

# పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తా

## ఉప సర్పంచ్ బద్వేలు రామలక్ష్మమ్మ



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ గొడ్లవీడు గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఉప సర్పంచ్ బద్వేలు రామలక్ష్మమ్మ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ గురువారం జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికల్లో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న వార్డు నెంబర్లకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇన్చార్జి ఈఓపిఆర్డి సురేష్ బాబు, పంచా యతీ కార్యదర్శి ప్రతాప్ లకు కూడా ఉప సర్పంచ్ అభినందనలు తెలిపారు.

# తులసి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎర్రగుంట్ల కాంగ్రెస్ నాయకులు



వేంపల్లె, మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడప జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సుబ్రమణ్య శర్మ, ఏ.పీ సి.సి. సోషల్ మీడియా మాజీ కో ఆర్డినేటర్ జానకి రాం(సాయి), ఎర్రగుంట్ల మండల మాజీ అధ్యక్షులు జయరామ్ రెడ్డి, మంజుల రాఘవ శనివారం వేంపల్లి లో రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం లో అధికారంలో ఉన్న టిడిపి కూటమి, ప్రతిపక్ష పార్టీ అయిన వైకాపా పూర్తిగా విఫలమయ్యాయని తులసిరెడ్డి వారితో అన్నారు. దొందూ దొందే అని, రెండూ రాహు కేతువులు గా రాష్ట్రానికి దాపురించాయి అని అన్నారు. మిగతా పార్టీల కంటే గ్రాండ్ ఓల్డ్ పార్టీ అయిన కాంగ్రెస్ మేలని ప్రజలు భావిస్తున్నారని తులసి రెడ్డి వారితో అన్నారు. దేశం లో, రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ కి పూర్వ వైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 27 సంవత్సరాల తర్వాత డిల్లీలో బిజెపి అధికారం లోకి వచ్చిన విషయాన్ని తులసి రెడ్డి వారికి గుర్తు చేశారు. రెట్టించిన ఉత్సాహం తో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తులసి రెడ్డి కి హామీ ఇచ్చారు.

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న బొజ్జ రోషన్న



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలో శనివారం ఎంపీటీసీ కల్వకూరి రమణ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బద్వేల్ నియోజకవర్గ కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్టీ రామారావు బడుగు, బలహీన వర్గాల జీవన విధానం మార్చుటకు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. పార్టీని స్థాపించి 43 సంవత్సరాలలో ఎన్నో వడిదుడుకులను, కష్టనష్టాలను ఎదుర్కొని పార్టీని ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ఆధ్వర్యంలో పార్టీని బలపరుస్తూ నేటికీ ప్రపంచంలోనే ప్రాంతీయ పార్టీకి అత్యధికంగా కోటి మంది సభ్యత్వాలు కలిగి ఉన్నారంటే మనమందరం గర్వపడాలన్నారు. బద్వేల్ నియోజకవర్గం లో స్వర్గీయ వీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఎంతో ఒడిదుడుకులను ఎదుర్కొని కార్యకర్తలకు, నాయకులకు అండగా నిలుస్తూ పార్టీని ముందుకు నడిపిస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరం కలిసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. అనంతరం ఎంపీటీసీ కల్వకూరి రమణ మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని కార్యకర్తలకి అన్ని విధాల అండగా నిలుస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కల్వకూరి చిన్న వెంకటసుబ్బయ్య, శివశంకర్, కేశవ, రమేష్, ఓబులేష్, పాపయ్య, నాయబ్, శివ, మురళి, రాజేష్ పాల్గొన్నారు.

## తపాలా శాఖలో మురళి సేవలు మరువలేనివి

### పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అనిల్ రెడ్డి

జమ్మలమడుగు మేజర్ న్యూస్ : జమ్మలమడుగు సబ్ డివిజన్ ఆఫీస్ నందు పోస్ట్ మాన్‌గా విధులు నిర్వర్తిస్తున్న మురళి శుక్రవారం నాడు పదవి విరమణ చేయడం జరిగిందని జమ్మలమడుగు పోస్టల్ ఇన్స్పెక్టర్ అనిల్ రెడ్డి పత్రిక ముఖంగా తెలియజేశారు. అనంతరం కార్యక్రమం ముఖ్యఅతిథిగా ప్రొద్దుటూరు పోస్టల్ డివిజన్ ఏఎస్పి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మురళి పోస్ట్మాన్ గా,మెయిల్ ఓవర్సీస్‌గా సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో యఫ్‌న్‌పిఓ సర్కిల్ సెక్రటరీ డేవిడ్‌రాజ్‌మురళి సేవలను కొనియాడారు అనంతరం జమ్మలమడుగు యల్ఎస్ జి పోస్ట్ మాస్టర్ వీరనారప్ప మురళి పోస్ట్‌మాన్‌గా చేసిన సేవలు హర్షనీయం అని కొనియాడారు. కార్యక్రమములో ఎస్‌పిఎం వెంకటేశ్వర్‌రెడ్డి మురళి సేవలను అభినందించారు. అనంతరం కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ గౌస్ పీర్,క్రాంతి, జబ్బార్,మెయిల్ ఓవర్సీస్ మురళి, ఐపి ఆఫీస్స్టాఫ్ మునిచంద్రరెడ్డి పోస్ట్ మెన్ స్టాఫ్, జిడియస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేంపల్లి శ్రీ చైతన్య హైస్కూల్‌లో ముందస్తు ఉగాది, రంజాన్ ఉత్సవాలు







వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లి శ్రీ చైతన్య హైస్కూల్‌లో ముందస్తు ఉగాది-రంజాన్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల కృషిని అభినందించి, చదువుతో పాటు సాంస్కృతిక నైతిక విలువలను అలవర్చుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. విద్యార్థులు భవిష్యత్తులో పెద్ద విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉగాది రంజాన్ పండుగలపై ప్రసంగాలు సాంస్కృతిక ప్రదర్శనలుగా నాటికలు ప్రదర్శించారు. ఉత్సవాలను మరింత ఆహ్లాదకరంగా మార్చేందుకు విద్యార్థులు విభిన్న రకాల నృత్య ప్రదర్శనలు ఇచ్చారు, ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయడంలో పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి, డైరెక్టర్లు బి.చైతన్య రెడ్డి, బి.చేతన్ రెడ్డి, అధ్యాపక బృందం మరియు సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ఇలాంటి సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలు విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, వారికి సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెంచుతాయని నిర్వాహకులు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఖాజీపేట మేజర్ న్యూస్:**



పుల్లూరు సచివాలయం ఎదురుగా తెలుగుదేశం పార్టీ ఆవి ర్భావ దినోత్సవం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఇరగం రెడ్డి. ప్రతాపరెడ్డి నేటి సంఘం డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ నంద్యాల. సుబ్బయ్య యాదవ్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైదుకూరు శాసనసభ సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ హాజరై టిడిపి ఖాజీపేట మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి. లక్ష్మిరెడ్డి మరియు రెడ్డెం రవీంద్రారెడ్డి కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మైదుకూరు, టిడిపి నాయకులు చంద్రభాస్కర్ రెడ్డి హరినాథ్ రెడ్డి పుల్లయ్య నాయుడు మండలంలోని నాయకులతో కలిసి ముందుగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు అనంతరం పుల్లూరు సచివాలయం ఎదురుగా ఉన్న టిడిపి జెండాను ఆవిష్కరించారు. పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తెలుగు జాతి గౌరవాన్ని దేశం నలు మూలల చాటి చెప్పిన ఎన్.టి రామారావు స్థాపించిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని 42 సంవత్సరాలుగా టిడిపి అనేక ఆటుపోట్లను తట్టుకొని నిలబడిందని పేర్కొన్నారు. ఎన్టీ రామా రావు తర్వాత నారా చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు చేపట్టి పార్టీని జాతీయ పార్టీగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబు నాయుడుదనన్నారు కార్యక్రమంలో కమలాపురం. ఫరూక్‌అహ్మద్ కమలాపురం. గౌస్ ఖదీర్ మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




**బ్రహ్మంగారిమఠంలో** ఐదు రోడ్ల కూడలి వద్ద, మల్లేపల్లి, నందిపల్లి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగిరేసి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. టిడిపి మండల అధ్య క్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, నేతలకు పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల నాయకులు సాంబ శివారెడ్డి, సుధాకర్ యాదవ్ సర్పంచ్ నారాయణ యాదవ్, పూజ శివ యాదవ్, నాగరాజు రాయల్, సేగినేని భద్రయ్య రాయల్, నరసింహ గౌడ్, వినోద్ రాయల్, బాలదుగ్గి రెడ్డి, చెన్నుపల్లి జయరాంరెడ్డి, చిల్లమల్ల నాగయ్య మండల తెలుగు దేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

**వేంపల్లెలో ...**



వేంపల్లెలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను టిడిపి నేతలు జరుపు కున్నారు. టిడిపి 43వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా వేంపల్లె లోని టిడిపి కార్యాలయం వద్ద టిడిపి జెండాను మండల పరిశీల కుడు రఘునాథ్ రెడ్డి ఎగుర వేశారు. టిడిపి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీ నర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లతో పాటు టిడిపి నేతలు పాల్గొన్నారు.



**ప్రొద్దుటూరులో** నందమూరి యువ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. స్థానిక పొట్టిపాడు కూడలి నందు వున్న ఆయన విగ్రహానికి పట్టణ నందమూరి యువ సేవాసమితి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షులు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షులు సిజె. వెంకట సుబ్బయ్య, కార్యదర్శులు జిఎస్.చాంద్ బాష, తాటి సుధాకర్ యాదవ్, కడప పార్లమెంటరీ మైనారిటి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, జిల్లా తెలుగు యువత కార్య నిర్వా హక కార్యదర్శి రామునాయుడు, జిల్లా బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సత్యసాయి సుబ్బరాజు, సీనియర్ నందమూరి అభిమా నులు తోట చంద్రశేఖర్, శ్రీనివాసులరెడ్డి, జిలాన్ బాష పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పొట్టిపాడు రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి అనంతరం పార్టీ జెండా ఆవి ష్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముదిరెడ్డి పద్మనాభ రెడ్డి, మోపురి చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ కర్నాటి గురివిరెడ్డి, వెంకట లక్ష్మి, రామిరెడ్డి, టప్పా మహబూబ్ బాషా, రాము నాయుడు, దేశి రెడ్డి గురివి రెడ్డి, సుబ్బరాజు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



ముద్దనూరులో జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆదేశాల మేరకు ముద్దనూరులో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాను ఎగుర వేయడం జరిగింది. కార్యక్రమంలో శివరామిరెడ్డి, రంగారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, చంద్ర, కిరణ్ కుమార్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సాయి, శేఖర్, ఆది, బాబు, అబ్దుల్‌సత్తార్, శంకర్, రాజా పాల్గొన్నారు.



కలసపాడులో బద్వేల్ నియోజకవర్గంలోని కలసపాడు మండలం ఎగువ తంబళ్లపల్లె పంచాయతీ నందు మాజీ ఎమ్మెల్యే విజయమ్మబద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి ఆదేశాల మేరకు కలసపాడు మండలంలోని ఎగువ తంబళ్ళ పల్లె గ్రామం నందు తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఎగువ తంబళ్లపల్లె గ్రామంలోతెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తెలుగుదేశం జెండాను ఎగరవేసి ఘనంగా ఆవిష్కరించడంజరిగింది. ఎగువ తంబళ్లపల్లె గ్రామంలో నీటి సంఘం చైర్మన్ గంగసాని వెంకటరెడ్డి టీడీపి నాయకులు, బారెడ్డి నారాయణరెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, మల్లరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, డీలర్ దాదా గ్రామ ప్రజలు ముస్లిం మైనార్టీ నాయకులు అందరూ పాల్గొన్నారు. కార్యక్రమంలో వికలాంగుల టిడిపి తాలూకా అధ్యక్షుడు మల్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు యువత భారీగా పాల్గొన్నారు.

# శివైక్యం చెందిన గురుస్వామి



పెండ్లి మర్రి మేజర్ న్యూస్ పెండ్లిమర్రి మండలం వెల్లటూరు పంచాయతీ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్డేమాని నాగమల్లారెడ్డి గత 36 సంవత్సరాలుగా అయ్యప్ప మాల ధరించి, గురు స్వామిగా చుట్టుపక్కల ప్రాంతాల్లోని అయ్యప్ప భక్తులకు మాలాధారణ గావిస్తూ,, అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాల్లో విశేషంగా పాల్గొంటూ గురుస్వామిగా చుట్టుపక్కల ప్రాంతాల్లో సుపరిచితుడే.. గత కొద్ది కాలంగా అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడు తున్న గురు స్వామి నిన్నటి రోజున శివైక్యం చెందారు.. విషయం తెలుసుకున్న అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు..

# పేదవాడి చెమట చుక్కల నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా తెలుగుదేశం జెండాను ఎగురవేసి నందమూరి తారకరామారావు కి పులమాల వేసి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి, వారి సతీమణి లత, టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో నివాళులు అర్పించి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం బీటెక్ రవి మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, నేతల కు పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబా పూలే వంటి మహాశయుల స్ఫూర్తిగా. 1982లో ఇదే రోజున తెలుగుదేశం పార్టీని ప్రకటించారు ఎన్టీఆర్, రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని.. ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్ళాలి అంటూ ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారు.ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో నిమగ్నమై ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ, మరోసారి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్య క్రమంలో టిడిపి పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సింహాద్రిపురం మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ 43వ సంవత్సర పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పులివెందుల నియోజకవర్గం,సింహాద్రిపురం మండలం, బిదినం చెర్ల గ్రామంలో సమాజమే దేవాలయం -ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పార్టీ స్థాపిం చిన విశ్వ విఖ్యాత నట సార్వాభౌమ శ్రీ నంద మూరి తారక రామారావు విగ్రహానికి తుంగ భద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్, సింహా ద్రిపురం టీడీపీ మండల ఇంచార్జి మారెడ్డి జోగి రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నడం జరిగింది.

# ఆత్మ.రక్షణకు విలువైన ఆయుధం టైక్వాండో

## తైక్వాండో శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు





పెండ్లిమర్రిమేజర్ న్యూస్ జ్ఞానంతో పాటు శారీరక మానసిక వికాసం తో ఆత్మస్థైర్యం గల యువత తయారవుతారని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస రావు అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయ వసతి గృహాల విద్యార్థిని లకు క్యాంపస్ లో రెండవ విడత తైక్వాండో వారం రోజుల శిక్షణ తరగతుల ముగింపు సమావేశం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హజరైన ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లా డుతూ దైనందిక జీవితంలో శారీరక వ్యాయామం అలవాటుగా మార్చు కుంటే నిత్యం ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. జాతీయ విద్యా విధానం కరిక్యులంలో స్పోర్ట్స్‌ను కూడా భాగం చేశారని వెల్లడించారు. టైక్వాండో ఆత్మరక్షణకు విలువైన ఆయుధమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తిని అనుసరించాలన్నారు. క్యాంపస్ కళాశాల ప్రధానాచార్యులు, హాస్టళ్ల చీఫ్ వార్డన్ ప్రొ.ఎస్.రఘునాథ రెడ్డి నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ చదువులు సాగించాలని దేశానికి విలువైన వనరు మారాలన్నారు. ధైర్యవంతులైన అమ్మాయిలు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని ముందుకెళ్లగలుగుతున్నారని పలువురి గురించి ఉదాహరించారు. మీ అభివృద్ధి కోసం విశ్వవిద్యాలయం ఎంతో చేయనుందన్నారు. వారం రోజులపాటు రెండు విడతల్లో శిక్షణ ఇచ్చిన శిక్షణ నిపుణులు నాగూర్ బాబును అభినందించారు. కుల సచివులు ప్రొఫెసర్ పి.పద్మ మాట్లాడుతూ తైక్వాండో ఆత్మరక్షణ కు, ఆత్మ విశ్వాసానికి ఒక ఆయుధమన్నారు. దైనందిక జీవితంలో ఆత్మరక్షణ శిక్షణలు ఉపయోగించుకోవాలన్నారు. వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయరామి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర పేరుతో ప్రజల ఆరోగ్యం కోసం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. టైక్వాండో శిక్షణ నిపు ణులు నాగూర్ బాబు మాట్లాడుతూ చేసే పనిని ఒక యజ్ఞంలా భావిం చాలని, శ్రద్ధ, ఓర్పు, సహనం జీవితంలో భాగం కావాలన్నారు. ఆపద ను అవలీలగా ఎదుర్కొనే తక్షణ ఆలోచన కలిగేలా మైండ్ మేనేజ్మెంట్ చేసుకోవాలన్నారు. బాలికల పట్ల విశ్వవిద్యాలయం తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు. వ్యాయామ విద్య క్రీడల శాస్త్ర శాఖ సహ ఆచార్యులు డాక్టర్ కె. రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ సభా సమన్వయం చేశారు. అనంతరం శిక్షణా నిపుణులు నాగూర్ బాబును విశ్వవిద్యాలయం తరఫున సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉగాది, రంజాన్ పండుగలకు శుభాకాంక్షలు తెలిపిన నాగార్జున్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. విశ్వ వసునామ సంవత్సర చైత్రమాసం తెలుగువారి ప్రథమ పండుగ ఉగాది సందర్భంగా మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో, పాడిపంటలతో కలిసిమెలిసి పండుగను జరుపుకోవాలని, భగవంతుడు అందరిని చల్లగా చూడాలని కోరుకుం టున్నట్లు తెలిపారు. అలాగే రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, ప్రతి ఒక్కరు పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు.

# రైల్వే స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు అమర్చాలి: డివైఎఫ్ఐ




జమ్మలమడుగు మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణంలో సీసీ కెమెరాలు అమర్చాలని, ప్రయాణికుల వాహనా లకు భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. శనివారం స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు విలేఖరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జమ్మల మడుగు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి జమ్మలమడుగు నుండి విజయవాడ, కడప,ధర్మవరం వంటి ప్రాంతాలకు ఎక్కువ మంది ప్రయాణాలు చేస్తున్నారు అన్నారు.రైలు సమయం కూడా ఉదయం, రాత్రి సమయాలలో వుంది అన్నారు.ప్రజలు ఎక్కువగా ఉద్యోగ స్తులు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు కడపకు ఎక్కువగా వెళ్లి వస్తుంటారు అన్నారు.అటువంటి సందర్భంలో ద్విచక్ర వాహనాలు రైల్వే స్టేషన్ ఆవరణంలో పార్కింగ్ చేసి వెళుతుంటారు అన్నారు.గత కొన్నిరోజుల క్రితం రైల్వే స్టేషన్లో ద్విచక్ర వాహనాలు దొంగతనాలు కూడా జరిగిన సంఘటనలు వున్నాయని అన్నారు. ప్రయాణికుల భద్రత కూడా సీసీ కెమెరాలు వుంటే ఉపయోగకరంగా వుంటుంది అన్నారు.రైల్వే అధికారులు సమస్యను గుర్తించి సీసీకెమెరాలు అమర్చాలని,వాహనాల భద్రతకు చర్యలు చేపట్టా లని కోరుతున్నామని అన్నారు. సమావేశంలో జిల్లా కమిటీసభ్యులు ప్రసాద్,పట్టణ ఉపాధ్యక్షులు సుబాహాన్ పాల్గొన్నారు.

# బద్వేల్ ఆర్యవైశ్య మహిళా మండలి వారు ఆర్థిక సహాయం



బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటయ్య నగర్ చెందిన పరిటాల సురేంద్ర అనే యువకుడు ఆటో యాక్సిడెంట్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి బద్వేల్ ఆర్యవైశ్య మహిళా మండలి వారు 2000 రూపాయలు ఆర్థిక సహాయం అంద జేశారు. వివరా ల్లోకి వెంకటయ్య నగర్‌కు చెందిన పరి టాల సురేంద్ర అనే యువకుడు జీవనం కొనసాగిచ్చే వాడు కొద్ది రోజుల క్రితం నంది పల్లె సమీపంలో ఆటో బాడుగకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఎదురుగా అధిక స్పీడుతో మోటార్ వాహనం సైకిల్ ఢీకొనడంతో ఆ ప్రమాదంలో పరిటాల సురేంద్ర నోటి భాగంలో తీవ్రంగా గాయపడి చికిత్స నిమిత్తం ఆసు పత్రి వెళ్ళగా అక్కడి వైద్యులు గాయపడిన వ్యక్తిని చికిత్స చేసిన అనంతరం చికిత్స చేసిన నోరును కదిలించకుండా ద్రవ పదార్థమే తీసుకోవాలని తెలపడంతో సురేంద్ర ఆటో తోలుకొని వచ్చే డబ్బులతో కుటుంబాన్ని పోషించేవాడు ప్రస్తుతం ఆటో ప్రమాదాన్ని గురి కావడంతో దీనికి తోడు బయట పనులకు వెళ్లకుండా డాక్టర్లు బెస్ట్ తీసుకోవాలని చెప్పా డం మరో ప్రక్క చికిత్సకు సరిపోయే డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాడని తెలిసిన వెంటనే బద్వేల్ ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు సమావేశాము ఏర్పాటు చేసుకొని గాయపడిన కుటుంబానికి తమ వంతు బాధ్యతగా ఎంతోకొంత సహా యం చేయాలని దృఢ సంకల్పంతో సంఘం సభ్యుల సహకారంతో 2000 రూపాయల నగదు ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు అదేవిధంగా సురేంద్ర భార్య అమ్మవారి సన్నిధిలో పురోహితుల మంత్రోచ్చారణ నడుమ ఆమెకు ఒడిబియ్యం వల్లించారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతలలిత గౌరవాధ్యక్షురాలు కొండపల్లి దేవి సెక్రటరీ ధనమ్మ జాయింట్ సెక్రెటరీ వందవాసి ధనమ్మ పేర్ల కళ్యాణి చలపాటి కృష్ణకుమారి వసుంధర వరలక్ష్మి బచ్చు నాగలక్ష్మి తదితర ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు..

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలం

## ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలం అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. శనివారం 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పొట్టి పాడు రోడ్డులోని ఎన్టీఆర్ సర్కిల్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలను సమర్పించిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సరిగా 43 సంవత్సరాల క్రితం 29 మార్చి 1982న పార్టీని స్థాపించి తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన రోజు అని వివరించారు. 43 వసం తాల చారిత్రక ఘట్టంల కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలం అని, తెలుగుదేశం సభ్యత్వాలు కోటి మార్క్ దాటడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘు రామిరెడ్డి, వియస్ ముక్తియార్, పట్టణ అధ్య క్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, యువ నాయకుడు బచ్చల వీరప్రతాప్, మున్సిపల్ కౌన్సిలర్లు మండల గ్రామ వార్డు స్థాయి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలుగు జాతి గర్వపడే పార్టీ తెలుగుదేశం పార్టీ

## - 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి

జమ్మలమడుగు మేజర్ న్యూస్: భారతదేశంలోని తెలుగు ప్రజల గుండె చప్పుడులా, తెలుగు జాతి గర్వపడేలా ఎదిగిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చదిపి రాళ్ల భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు తెలుగు దేశం పార్టీ స్థాపించి 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముద్దు నూరు రోడ్డు లోని నీళ్ల ట్యాంకు సర్కిల్లో 13వ వార్డు టిడిపి ఇన్చార్జ్ సి.దుర్గాప్రసాద్ ఆధ్వ ర్యంలో సంజామలమోటులో నియోజక వర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భం గా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు తెలుగు ప్రజల



గౌరవాన్ని నిలబెట్టేలా తెలుగు దేశం పార్టీ స్థాపించి అతి తక్కువ కాలంలోనే అధికా రంలోకి వచ్చి తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టారని తెలిపారు. అంతటి గొప్ప మహనీయుడి వల్ల తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు ఎంతోమంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ ప్రాణా లను సైతం అర్పించి పార్టీ కోసం పని చేస్తున్నారన్నారు. తెలుగుదేశం అధికారం లో ఉన్నప్పుడే ఉభయ తెలుగు రాష్ట్రాలు ఎంతో అభివృద్ధి చెందాయని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా అన్ని రకాల మౌలిక సదుపాయాల తో, అభి వృద్ధి పథకాలతో దిన దినాభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్య క్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణా రెడ్డి, 13వ వార్డు టిడిపి ఇన్చార్జి దురా గ్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడుతున్న టిడిపి



**ఆవిర్భావ దినోత్సవం లో కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి**

**కడప సిటీ, మేజర్‌న్యూస్:** తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టిడిపి అని కడప సాధన సభ్యురాలు ఆర్ మాధవి రెడ్డి తెలిపారు శనివారం కడప ఎన్టీఆర్ సర్కిల్ నందు టిడిపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమం అభివృద్ధి కోసం టిడిపి ఎల్లవేళలా పనిచేస్తుందని ఆమె అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ ని భవిష్యత్తులో ఆదరించాలని ఆమె కోరారు తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ఆయన ఆశయమే లక్ష్యంగా..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. అభివృద్దే ఆయన లక్ష్యంగా ప్రజలకు సంక్షేమ అందిస్తున్నారు. వచ్చే రోజుల్లో కూడా టిడిపి పాలన తప్పనిసరిగా అవసరమని అందరికీ న్యాయం జరిగేలా రాష్ట్ర అభివృద్ధి పునరుద్దించడానికి ప్రజలందరూ ఒక్కటయి పార్టీలో మరింత భాగస్వామ్యం కావాలన్నారు. కడప 45వ డివిజన్లో టిడిపి జిల్లా కార్యదర్శి వికాస్ స్కూల్ కరస్పాండెంట్ హరికృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కడప పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ ఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వారి తొలి పండగ ఉగాది

## ప్రజలందరికీ శుభాలు కలగాలి

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ తెలుగు నూతన సంవత్సరం ఉగాది నుంచి మొదలవుతుంది. అందుకనే తెలుగువారి తొలి పండగ అని పిలుస్తారని ప్రజలందరికీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది నాడు ఉదయాన్నే తలస్నానం చేయడం, ఇంటిని అందంగా అలంకరించుకోవడం, మామిడాకులు కట్టడం, కొత్త బట్టలు, ఉగాది పచ్చడి ఇలా పలు పద్ధతులను పాటిస్తూ ఉంటాము. ఎప్పటి నుంచో ఉన్న ఉగాది ఎన్నో శాసనాల్లో ఉగాది ప్రస్తావన ఉంది. ఉగాది ఇప్పుడు వచ్చింది కాదు. కొన్ని శతాబ్దాలు ముందే మొదలైంది. ఉగాది పండుగ శాతవాహన రాజవంశం నాటితని తెలుస్తోంది. ఉగాది పండుగ రోజు కొత్త గొడుగు కొంటే అదృష్టం కలిసి వస్తుంది. పూర్వకాలంలో ఉగాది రోజు విసినికర్రని కొనేవారు. ఉగాది పండుగకు బట్టలు కొనడం, ఆభరణాలు కొనడం కూడా మంచి ఫలితాన్ని ఇస్తాయి. తైలాభ్యంగన స్నానం చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. తైలంలో లక్ష్మీదేవి ఉంటుంది. కనుక ఉగాది పండుగ రోజు ఇలా స్నానం చేయడం మంచిది. షడ్రుచులతో చేసిన ఉగాది పచ్చడి తింటే మంచిదట. ఇది ఎండాకాలం కనుక ఒక కుండని నీళ్లతో నింపి పురోహితుడికి దానం ఇస్తే కూడా విశేష ఫలితాన్ని పొందవచ్చు. అని మంచి మాటలు తెలియజేస్తూ మరోసారి ఉగాది శుభాకాంక్షలు అందరి ఇంట శుభాలు కలగాలని కోరుకోవడం జరుగుతుందని తెలియజేశారు

# ప్రజలందరి జీవితాల్లో శుభాలు జరగాలి

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అవినాష్ రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్ కడప జిల్లా ప్రజలకు ఉగాది పర్వదినం సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆనందోత్సవాలతో పండుగ జరుపుకోవాలని, విశ్వ వసు నామ సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో, మానవతా విలువలతో జీవించాలని, ప్రజలందరి జీవితాల్లో శుభాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్స రాది ఉగాది అన్ని వర్గాల ప్రజలకు శుభాలు కలగాలని ఆకాంక్షించారు.



# ఆటలో ఆణిముత్యం... ఆపేక్ష నైపుణ్యంతో అంతర్జాతీయ స్థాయికి

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ ప్రస్తుత సమకాలీన సమాజంలో మగవాడికి ఏమాత్రం తీసిపోని విధంగా ఏ రంగంలోనైనా మగువలు రాణిస్తుండటం ఆధునిక నాగరికతకు దర్పణం.. ఎందరో మగువలు తమ తమ కళా నైపుణ్యంతో పుట్టిన గడ్డకు దేశానికి గర్వకారణంగా నిలుస్తుండటం ఎందరినో ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అలాంటి కోవలోకి.... ఓ నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించిన బత్తిన మహాలక్ష్మి ...పెండ్లిమర్రి మండలం, కొత్త సంగటి పల్లె పంచాయతీ మర్రిమాకుల పల్లికి చెందిన బత్తిన వీరారెడ్డి సుబ్బలక్ష్మి ల కుమార్తె .... తమకున్న ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా కడప జిల్లా వేముల మండలం వేముల కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆరవ తరగతి నుండి ప్రస్తుతం 9వ తరగతి చదువుతోంది.. ఆటల పట్ల ఆమెకున్న ఆపేక్ష ను గమనించిన పాఠశాల ప్రిన్సిపల్ కే శారద,,పి.ఈ.టి. ఎం మనోహరి ఆమెకు లాక్రోస్ ఆటపై ఉన్న శ్రద్ధను గమనించి మంచిగా తర్ఫీదు నిచ్చి మొదటిసారిగా డిసెంబర్ 2024 లో బాపట్ల జిల్లా చీరాలలో జరిగిన రాష్ట్రస్థాయి లాక్రోస్ పోటీలలో పాల్గొని కప్పును సాధించటం విశేషం... అలాగే జాతీయ స్థాయిలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో జరిగిన పోటీలలో పాల్గొని అక్కడ కూడా కప్పును కైవసం చేసుకోవడం గమనార్హం.... ఇక ఈ సంవత్సరం ఆగస్టు,28, సెప్టెంబర్ 1.వ,,, తేదీ లలో అంతర్జాతీయ స్థాయిలో దక్షిణ కొరియాలో జరుగుతున్న అండర్ 17 లాక్రోస్ ఆటల పోటీలలో మన రాష్ట్రం నుండి మహాలక్ష్మి ఒకటే ఎంపిక కావటం రాష్ట్రానికే గర్వకారణం, అభినందనీయం.... ఈ ఎంపికపై పాఠశాల ప్రిన్సిపల్ కే శారద, పి.ఈ.టి. ఎం మనోహరిలు మాట్లాడుతూ, ఆరవ తరగతి నుండి మహాలక్ష్మి ఆటలపై కనబరుస్తున్న శ్రద్ధను చూసి తాము ఆమెను మరింతగా ప్రోత్సహించి



అంతర్జాతీయ స్థాయిలో ఆమెను తీసుకెళ్లడంలో సఫలీకృతం కావడం మాకు గర్వకారణంగా ఉందని,, పేదరిక వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన మహాలక్ష్మికి అక్కడికి వెళ్లాలంటే దాదాపు 3 లక్షలు ఖర్చు అవుతుంది అని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందిస్తే ఇలాంటి అమ్మాయిలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకం అవుతారని పేర్కొన్నారు. సహాయానికి ముందుకొచ్చే దాతలు ఈ సెల్ నెంబర్ కు ఫోన్ చేయగలరని మనవి 6303631450....

# తెలుగు వారి తొలి పండగ ఉగాది..

### ప్రజలందరికీ శుభాలు కలగాలి
### ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** తెలుగు నూతన సంవత్సరం ఉగాది నుంచి మొదలవుతుంది. అందుకనే తెలుగువారి తొలి పండగ అని పిలుస్తారని ప్రజలందరికీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది నాడు ఉదయాన్నే తలస్నానం చేయడం, ఇంటిని అందంగా అలంకరించుకోవడం, మామిడాకులు కట్టడం, కొత్త బట్టలు, ఉగాది పచ్చడి ఇలా పలు పద్ధతులను పాటిస్తూ ఉంటాము. ఎప్పటి నుంచో ఉన్న ఉగాది ఎన్నో శాసనాల్లో ఉగాది ప్రస్తావన ఉంది. ఉగాది ఇప్పుడు వచ్చింది కాదు. కొన్ని శతాబ్దాలు ముందే మొదలైంది. ఉగాది పండుగ శాతవాహన రాజవంశం నాటితని తెలుస్తోంది. ఉగాది పండుగ రోజు కొత్త గొడుగు కొంటే అదృష్టం కలిసి వస్తుంది. పూర్వకాలంలో ఉగాది రోజు విసినికర్రని కొనేవారు. ఉగాది పండుగకు బట్టలు కొనడం, ఆభరణాలు కొనడం కూడా మంచి ఫలితాన్ని ఇస్తాయి. తైలాభ్యంగన స్నానం చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. తైలంలో లక్ష్మీదేవి ఉంటుంది. కనుక ఉగాది పండుగ రోజు ఇలా స్నానం చేయడం మంచిది. షడ్రుచులతో చేసిన ఉగాది పచ్చడి తింటే మంచిదట. ఇది ఎండాకాలం కనుక ఒక కుండని నీళ్లతో నింపి పురోహితుడికి దానం ఇస్తే కూడా విశేష ఫలితాన్ని పొందవచ్చు. అని మంచి మాటలు తెలియజేస్తూ మరోసారి ఉగాది శుభాకాంక్షలు అందరి ఇంట శుభాలు కలగాలని కోరుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# ఉగాది , రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు



**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర తెలుగు ప్రజలకు, పులివెందుల నియోజకవర్గం ప్రజలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీపిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డిశ్రీ విశ్వవసు నామ సంవత్సర చైత్రమాసం తెలుగు ఉగాది పండుగ సందర్భంగా తెలుగు వారందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, నియోజకవర్గాల తెలుగు ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో కలిసిమెలిసి ఈ ఉగాది పండుగను జరుపుకోవాలని అన్నారు. ఆ భగవంతుడు అందర్నీ చల్లగా చూడాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అలాగే రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ అల్లా అందరిని చల్లంగా చూడాలని ఆ అల్లాను కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజును పబ్లిక్ హాలీడేగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదములు : మేకల ఆంజనేయులు



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజును పబ్లిక్ హాలీడేగా ప్రకటించిన సందర్భంగా జమ్మలమడుగు పట్టణం యస్సి కాలనిలో అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ గారు చేసిన సేవలను గుర్తించి ఆయన జయంతిని పురస్కరించుకొని వచ్చే ఏప్రిల్ నెల 14న భారతదేశం అంతటా పారిశ్రామిక సంస్థలు సహా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినంగా ప్రకటిస్తూ నోటిఫికేసన్ జారీ చేసినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.ఆర్. పి. యస్ నాయకులు రాజ శేఖర్, మేకల ఓబన్న, చెవిటీ బాలస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం లోని కలసపాడు మండలం ఎగువ తంబళ్లపల్లె పంచాయతీ నందు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి ఆదేశాల మేరకు కలసపాడు మండలంలోని ఎగువ తంబళ్ళ పల్లె గ్రామం నందు తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఎగువ తంబళ్లపల్లె గ్రామంలోతెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తెలుగుదేశం జెండాను ఎగరవేసి ఘనంగా ఆవిష్కరించడంజరిగింది. ఎగువ తంబళ్లపల్లె గ్రామంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవంవేడుకల కార్యక్రమంలోబాగంగా టీడీపీ పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది నీటి సంఘం చైర్మన్ గంగసాని వెంకటరెడ్డి టీడీపి నాయకులు ,బారెడ్డి నారాయణరెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, మల్ల రెడ్డి ,వెంకటేశ్వర రెడ్డి ,డీలర్ దాదా గ్రామ ప్రజలు ముస్లిం మైనార్టీ నాయకులు అందరూ పాల్గొన్నారు శాంతి భద్రతలకు పోలీస్ డిపార్ట్మెంట్ వారు కూడా వచ్చారు అక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు ప్రజలందరికీ లడ్డు మిఠాయిలు పంచారు ఈ కార్యక్రమంలో వికలాంగుల టిడిపి తాలూకా అధ్యక్షుడు మల్ రెడ్డి పాటు పలువురు నాయకులు కార్యకర్తలు యువత భారీగా పాల్గొన్నారు.

# అంజన్న సేవలో జెడ్పీ చైర్మన్ రామగోవింద రెడ్డి



**చక్రాయపేట మేజర్‌న్యూస్:** గండి వీరాంజనేయ స్వామిని వైఎస్ఆర్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ముత్యాల రామ గోవిందరెడ్డి శనివారం దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కావలి కృష్ణ తేజ చక్రాయపేట జెడ్పిటిసి సభ్యుడు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కేసరి రాజా రమేష్‌లో పూర్ణఫలంతో స్వాగతం ఉంచారు ఈ సందర్భంగా ఆయన చేత ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం నిర్మాణంలో ఉన్న ఆలయాన్ని ఆయన పరిశీలించారు త్వరితగతిన ఆలయం పనులు పూర్తిచేసి కుంబాభిషేకం నిర్వహించాలని చెప్పారు కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య చక్రాయపేట ఎంపీపీ మాధవి బాలకృష్ణ ఏపీ ఆగ్రోస్ మాజీ అధ్యక్షుడు చెన్న కృష్ణారెడ్డి వ్యవసాయ శాఖ రాష్ట్ర మాజీ సలహాదారు సంబుటూరు ప్రసాద్ రెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి జెడ్పిటిసిలు భయపరెడ్డి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి వీరపునాయుని పల్లె ఎంపీపీ రమణారెడ్డి సతీష్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు రామచంద్రారెడ్డి రామాంజనేయరెడ్డి కావలి హరినాథ్ శంకర్ రెడ్డి నరసింహారెడ్డి వేంపల్లి మండల కన్వీనర్ చంద్ర ఓబుల రెడ్డి రెడ్డి మైనార్టీ నాయకుడు మునీర్ తదితరులు పాల్గొన్నారు

# లింగాలలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలో శనివారం లింగాల గ్రామం లో తెలుగుదేశం పార్టీ 43వ సంవత్సర పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి, లింగాల మండల ఇంచార్జ్ యమ్మనూరు విశ్వనాథ రెడ్డి, మాట్లాడుతూ ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించామని అన్నారు. అలాగే నందమూరి తారక రామా రావు స్థాపించిన ఈ తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29వ తేదీన మధ్యాహ్నం 2:30 నిమిషాలకు తెలుగుదేశం పార్టీని స్థాపించినట్టు ఎన్టీఆర్ నిర్ణయించారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఈ తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం పది ఏటా నిర్వహిస్తూనే ఉన్నామని వారు అన్నారు. దేవి రెడ్డి సంజీవరెడ్డి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టిన ఎనిమిది నెలలోనే ముఖ్యమంత్రి అయ్యారని వారు అన్నారు. అనంతరం కిలో రెండు రూపాయల బియ్యం ఇచ్చిన ఘనత ఎన్టీఆర్ది అని అన్నారు. పేదవారికి గృహ నిర్మాణ పథకం చేపట్టినది మన ఎన్టీఆర్ అని ఆయన అన్నారు. ఇలా చెప్పుకుంటా పోతే ఎన్నో పథకాలు ఆయన పెట్టినవే అని అన్నారు. అనంతరం లింగాల బస్టాండ్ కోడలు తెలుగుదేశం జెండా ఆవిష్కరించి జోహార్ ఎన్టీఆర్ జోహార్ ఎన్టీఆర్ జోహార్ ఎన్టీఆర్ అంటూ పెద్ద ఎత్తున మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఫలితాలు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మరియు లింగాల మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నడం జరిగింది.

# పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు

### ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి
### పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరు గ్రామపంచాయతి పరిధిలో ఇంటిలో ఉపయోగించిన వ్యర్థాల నీటిని రోడ్లపై పారించకూడదని వల్లూరు గ్రామపంచాయతి కార్యదర్శి శ్రీనివాసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు, అలా రోడ్లపై నీటిని పరిస్తే పంచాయతిరాజ్ యాక్ట్ ప్రకారం జరిమానవేసి పోలీస్ కేసు నమోదు చేయిస్తామన్నారు, పరిసరాల పరిశుభ్రతకు గ్రామపంచాయతి ప్రజలు సహకరించాలని తెలిపారు, ఇలా ఇంటిలోని వ్యర్థాలను రోడ్లపై పారించకుండా ఇంటి వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు, అందుకు ఉపాధి హామీ పథకం కింద రూ 6000 వేలు అందించడం జరుగుతుందన్నారు, ఈ ఇంకుడు గుంత నిర్మాణ మంజూరు కోసం ఆధార్ రేషన్ జాబ్ కార్డు జిరాక్స్ పత్రాలను సచివాలయం లేదా ఉపాధి హామీ పథకం కార్యాలయంలో నందు అందించి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు..

# అట్లూరులో ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అట్లూరు, మేజర్ న్యూస్:** పేద బడుగు బలహీన వర్గాల కోసం సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవారి సంక్షేమమే లక్ష్యంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు 1982 మార్చి 29 తేదీన తెలుగుదేశం పార్టీని స్థాపించారు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలంలో బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేల్ నియోజకవర్గ టిడిపి నాయకుడు మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఒక పండుగ వాతావరణంలో టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు నాయకులు కార్యకర్తలు ఒకరికి ఒకరు స్వీట్లు పంచి పెట్టుకుని జోహార్ ఎన్టీఆర్ జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. మండలంలోని వేమలూరు గ్రామంలో స్థానిక టిడిపి యువనాయకుడు కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు అల్లం వెంకటసుబ్బయ్య స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి టిడిపి జెండాను ఎగరవేశారు రెడ్డిపల్లి, కొండూరులో టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, జై కృష్ణారెడ్డి స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి టిడిపి జెండాను ఆవిష్కరించారు, ముత్తుకూరులో మాజీ సర్పంచ్ కుప్పయ్య, పొన్నవోలు సులోచన, సురారెడ్డి స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి టిడిపి జెండాను ఆవిష్కరించారు అట్లూరు మండలం వరుకుంట పంచాయతీలలో టిడిపి ఇన్చార్జ్ సింగనా శాంతకుమారి సర్పంచ్ రమణ స్థానిక కార్యకర్తలతో కలిసి జెండాను ఆవిష్కరించారు అనంతరం టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాలలో ఆవిర్భావ వేడుకను జరుపుకున్నారు విద్యా ఉద్యోగాలలో 33% రిజర్వేషన్ను కల్పించిన ఘనత ఎన్టీర్ కే దక్కుతుందన్నారు దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీకి లేనటువంటి విధంగా కోటికి పైగా సభ్యత్వాలను కలిగి ఉన్న పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ ఒకటే ఉందని తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచం నలుమూలల విస్తరింపచేసిన చరిత్ర కూడా టిడిపి పార్టీకే ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.